




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

శనివారం 13 డిసెంబర్ 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8


# అత్యధికమే..

**సంఖ్యాపరంగా ఎక్కువే అయినా ఇంకా మెరుగైన ఫలితం రావాల్సిందనే అభిప్రాయం**
**బీఆర్ఎస్ నుంచి ఎదురైన పోటీపై అంతర్గత విశ్లేషణలు**




- స్థానిక ఫలితంపై సీఎం ఆరా..
- మిగతా రెండు విడతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన
- కాంగ్రెస్‌కు 57.32% సీట్లు
- తొలిదశ పంచాయతీ ఎన్నికల్లో 30 జిల్లాల్లో మెజారిటీ స్థానాలు
- భారాసకు 27.6 శాతం సీట్లు.. 4.5 శాతం స్థానాల్లో భాజపా గెలుపు

హైదరాబాద్

తొలి విడత పంచాయతీ ఎన్ని కల ఫలితాలపై అధికార కాంగ్రెస్ పార్టీ అంతర్గత విశ్లేషణలు చేసుకుంటోంది. పార్టీలకతీతంగానే జరిగినా పక్కాగా రాజకీయ మద్దతుతోనే జరిగే ఈ ఎన్నికల్లో తమకు రాష్ట్రవ్యాప్తంగా మంచి ఆదరణే లభించిందని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉందనే భావనకు ఈ ఫలితాలు చెక్ పెడతాయని ఆ పార్టీ అంచనా వేస్తోంది. సంఖ్యాపరంగా మిగిలిన రాజకీయ పక్షాలు మద్దతిచ్చిన వారి కంటే తాము మద్దతిచ్చిన వారే ఎక్కువ సంఖ్యలో గెలిచినా, తొలి విడత ఫలితం తమకు అనుకూలమేనా అనే కోణంలోనూ ఆ పార్టీ నేతలు లెక్కలు క డుతున్నారు. ఆశించిన మేరకు 90% పంచాయతీ లు దక్కలేదని అంటున్నారు. జిల్లాలు, ఉమ్మ డి జి ల్లాలు, అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాలతో పాటు మండలాలు, గ్రామాల వారీగా ఫలితాలను విశ్లే షిస్తూ ప్రస్తుతం తమకు చట్టసభల్లో ఉన్న బలానికి, తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితానికి మధ్య తేడాను గుర్తించే పనిలో ఆ పార్టీ నేతలు పడ్డారు. ముఖ్యంగా తొలి విడత ఎన్నికల్లో కొన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ నుంచి ఎదురైన పోటీని కాంగ్రెస్ నాయకత్వం నిశితంగా పరిశీలిస్తోంది. ప్రధానంగా మహబూబ్‌నగర్, వనపర్తి, మహబూబాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో గట్టి పోటీ ఎదురవడంపై కొంత ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఫలితాలు వచ్చినా ఈ నాలుగు జిల్లాల్లో బీఆర్ఎస్ నుంచి కొంత ప్రతిఘటన ఎదురుకావడంపై పోస్టుమార్టం జరుగుతోంది. భవిష్యత్తులో ఈ జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి పనిచేయాలని, తొలి విడతలో కొంత మేరకు జరిగిన నష్టాన్ని 2, 3 విడతల్లో - మిగతా 2లో




## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ధర్మేంద్ర ప్రధాన్?

- పార్లమెంట్ సమావేశాలు ముగియగానే ప్రక్రియ వేగిరం
- 29 రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికల ప్రక్రియ పూర్తికాగా ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక పార్టీ అధ్యక్షుల ఎంపిక మాత్రమే పెండింగ్‌లో
- ధర్మేంద్ర ప్రధాన్‌తో పాటు కేంద్ర మంత్రులు భూపేంద్ర యాదవ్, శివరాజ్ సింగ్ చౌహాన్, మనోహర్‌లాల్ ఖట్టర్ పేర్లు కూడా

3



## ప్రభుత్వ వాదనను విజయవంతంగా తిప్పికొట్టాం

- పార్లమెంట్ ఉభయసభల్లో చర్చలపై పార్టీ ఎంపీలతో రాహుల్ గాంధీ
- ప్రతిపక్షాల నుంచి ఎదురైన దాడితో ప్రభుత్వం ఒత్తిడికి గురైన ట్లుగా కనిపించింది
- ఆ రెండు చర్చలలోనూ, మేము ప్రభుత్వ వాదనలను తిప్పికొట్టినందుకు సంతోషంగా ఉంది.



## అక్కడ ఏదో తప్పు జరుగుతోంది!

- మద్రాస్ హైకోర్టులో కేసుల లిస్టింగ్, విచారణకు పాటిస్తున్న నియమాలు ఏంటి?
- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

3

## ఉన్నత విద్యకు ఒకే నియంత్రణ వ్యవస్థ

- యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్‌సీటీఈ స్థానంలో ఒకే రెగ్యులేటరీ
- 'వికసిత్ భారత్ శిక్షా అధిక్షణ్ బిల్లు'కు కేంద్ర కేబినెట్ ఆమోదం
- ప్రధాని మోదీ నేతృత్వంలో సమావేశమైన మంత్రివర్గం
- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు
- 2027లో రెండు దశల్లో డిజిటల్ జన గణన
- బీమా రంగంలో ఎఫ్‌డీఐలు 74 శాతం నుంచి 100 శాతానికి పెంపు
- 2026 సీజన్‌లో ఎండు కొబ్బరి కనీస మద్దతు ధర పెంపు
- కాలం చెల్లిన చట్టాల రద్దు బిల్లుకు ఆమోదం



3

## మెస్సి.. మెస్సి..

**నేడు ఉప్పల్‌లో ఫుట్‌బాల్ స్టార్ సందడి**
**ప్రత్యేక ఆకర్షణగా రేవంత్-లియోనెల్ మెస్సి పోటీ**
**వీక్షించనున్న రాహుల్‌గాంధీ**



హైదరాబాద్

భారత ఫుట్‌బాల్ అభిమానులంతా ఆసక్తిగా ఎదురుచూస్తోన్న సమయం ఆసన్నమైంది. ఫుట్‌బాల్ స్టార్..కోట్లాది హృదయాలను కొల్లగొట్టిన లియోనెల్ మెస్సి మనదేశ పర్యటనకు వచ్చేస్తున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి దాటాక అతడు కోల్‌కతాలో అడుగుపెడతాడు. తెలుగు అభిమానులూ అర్జెంటీనా దిగ్గజాన్ని ప్రత్యక్షంగా చూడొచ్చు. శనివారం మెస్సికి ఆతిథ్యమివ్వడానికి హైదరాబాద్ సిద్ధమైంది. ఉప్పల్ స్టేడియంలో అతడు సందడి చేయనున్నాడు. దిగ్గజ ఫుట్‌బాలర్.. అర్జెంటీనా కెప్టెన్ మెస్సి రానుండటంతో హైదరాబాద్‌కు ఫుట్‌బాల్ ఫీవర్ పట్టుకుంది. తమ అభిమాన ఆటగాడు మెస్సిని ఎప్పుడెప్పుడు చూద్దామా అంటూ ఆసక్తిగా ఎదురుచూస్తోంది. బాలీవుడ్, టాలీవుడ్ సెలబ్రిటీలతో పాటు ఫుట్‌బాల్ అభిమానులంతా శనివారం ఉప్పల్ స్టేడియానికి వరుస కట్టనున్నారు. 'ద గోట్ టూర్'లో భాగంగా భారత పర్యటనకు వస్తున్న మెస్సి శనివారం - మిగతా 2లో



## తెలంగాణ గజగజ!

- వణుకుతున్న రాష్ట్రం..
- 28 జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 9.8 డిగ్రీల లోపు నమోదు
- కోహీర్‌లో అత్యల్పంగా 5.4 డిగ్రీలు
- 1946లో హైదరాబాద్‌లో 6.1 డిగ్రీలు
- ఏడేళ్ల క్రితం 6.3.. మళ్లీ ఇప్పుడు కూడా..
- ఈ నెల 18-22 మధ్య మరింత చలి!

వివరాలు 2లో..

## హార్డ్‌డిస్క్‌ల కోణంలో..

- ఫోన్ ట్యాపింగ్ కేసులో తొలిరోజు ప్రభాకర్‌రావును ప్రశ్నించిన సిట్ అధికారులు
- ధ్వంసం, రీప్లేస్ చేసిన డిస్క్‌లపై ప్రశ్నలు
- సిట్ ఎదుట లొంగిపోయిన ఎస్ఐబీ మాజీ చీఫ్
- సరైన సమాధానాలు రాలేదంటున్న అధికారులు



హైదరాబాద్

అక్రమ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు శుక్రవారం సిట్ కార్యాలయంలో లొంగి పోయారు. ఉదయం 11 గంటలకు తన కుమారుడితో కలిసి జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో ఉన్న సిట్ ఆఫీస్‌కు వచ్చారు. ఈయన్ని అధికారులు వారంపాటు కస్టడీలో ఉంచుకుని ప్రశ్నించను న్నారు. తొలి రోజు సిట్ ఏసీపీ పి.వెంకటగిరితో పాటు సంయుక్త పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ప్రభాకర్‌రావును ప్రశ్నించారు. ఎస్ఐబీలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్ఓటీ) ద్వారా జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్‌రావును ప్రశ్నిస్తున్న అధికారులు తొలిరోజు ధ్వంసం చేసిన, రీప్లేస్ చేసిన హార్డ్‌డిస్క్‌ల కోణంలో ప్రశ్నించారు. ఆధారాలు మాయం చేయడానికే..: సుదీర్ఘ కాలంలో ఎస్ఐబీలో పనిచేసిన ప్రభాకర్‌రావు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు - మిగతా 2లో

# మార్గశిర అనఘాష్టమి సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు.

కుంకుమ పూజలతో పాటు అమ్మ వారికి ముడుపు సమర్పణ

**జగిత్యాల, డిసెంబర్12, అక్షర రేఖ టౌన్ రిపోర్టర్ కపిల్** జగిత్యాల పట్టణములోని చింతకుంట సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో మాతలచే ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు జగిత్యాల పట్టణ చింతకుంట లోని ఈ కార్యక్రమంను శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో నిర్వహించారు కమిటీ సభ్యులు మాట్లాడుతూ 12.12.2025, మార్గశిర మాసం, శుక్ల పక్షం, శుక్రవారం అనఘాష్టమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం నిర్వహించడం జరిగింది పారాయణం అనంతరం విచ్చేసినటువంటి మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది అని తెలిపారు తదనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మ వారికి ముడుపులు కట్టారు ఈ



కార్యక్రమములలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు గీత, రాణి, అవంతిక, నీరజ, అర్చన,లావణ్య, సునీత, సన్నిహిత, రోజ రాణి, మానిక, విజయ లక్ష్మి, రుచిత, శ్రీశైల, పెద్ది వాణి, శ్రీనిజ, హర్షిని, ప్రసన్న, అర్చకులు శ్రీ హరి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారంలో వార్డ్ అభ్యర్థి బెజ్జం నర్సిములు



**తరిగోప్పుల (అక్షర రేఖ)డిసెంబర్:12** తరిగోప్పుల మండల కేంద్రంలోని పోతారం గ్రామ 1వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న బెజ్జం నర్సిములు, మాట్లాడుతూ ముందుగా పోతారం గ్రామస్తులకు నమస్కారం తెలియజేస్తూ 1వ వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించాలని నాకు కేటాయించిన గ్యాస్ పోయి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తారని కోరుకుంటూ అలాగే సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్యాల నర్సయ్య కు గ్రామస్తులు అందరూ ఓటు వేసి అఖండ విజయం అందించాలని కోరుకుంటూ గ్రామ అభివృద్ధి మా ధ్యేయం అని అన్నారు.

## రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన పోలీసు బందోబస్తు...



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 12(అక్షర రేఖా న్యూస్):** జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు. మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలు ఎలాంటి ఘటనలు తవులేకుండా నిష్పక్షపాతంగా జరగడంలో పోలీసు అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషించారని ఆయన ప్రశంసించారు. ఈ నెల 14న శంకరంపేట్-ఆర్, చేగుంట, తూప్రాన్, మనోహరాబాద్, నార్సింగి, రామాయంపేట్, నిజంపేట్, మెదక్ మండలాల్లో జరగనున్న రెండో విడత ఎన్నికలకు సంబంధించి అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశామని ఎస్పీ పేర్కొన్నారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ప్రజలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. పోలింగ్‌కు 44 గంటల ముందు నుంచి సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుందని, అంటే 12-12-2025 సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్లు, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధం అని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద పహారా బృందాలు, నిఘా బృందాలు, రూట్ మొబైల్, స్ట్రైకింగ్ ఫోర్స్‌లను సిద్ధంచేశామని తెలిపారు. జిల్లాలో ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు 163 %దీచీూ% (144 సెక్షన్) అమల్లోకి వస్తుందని, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల లోపు ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ వ్యక్తులు గుంపులుగా గుమికూడరాదని చెప్పారు. పోలింగ్‌కు 44 గంటల ముందు ఏ విధమైన ప్రచార కార్యక్రమాలూ, ర్యాలీలూ, సమావేశాలూ పూర్తిగా నిషేధించబడ్డాయని, అలాగే ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలకు కూడా అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు.ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## ప్రశాంతంగా మొదటి విడత పంచాయతీ ఎన్నికలు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

మొదటి విడత పోలింగ్ 90.08 శాతం నమోదు

మాచారెడ్డి మండలం చుక్కాపూర్ జెడ్పీహెచ్ఎస్, కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ లలో పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి హెూబిల్ రెడ్డి అక్షర రేఖ న్యూస్ డిసెంబర్- 11** మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల కామారెడ్డి జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఖమ్మం జిల్లాలో 90.08 శాతం నమోదైందని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 23.29 శాతం, 11 గంటల వరకు 52.25 శాతం, 1 గంట వరకు 86.95 శాతం పోలింగ్ నమోదైందని, 1 గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, మొత్తం కామారెడ్డి జిల్లాలో 90.08 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగిన దోమకొండ మండలంలో 91.09 శాతం, పాల్వంచ మండలంలో 85.67 శాతం, మాచారెడ్డి మండలంలో 80.28 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కలెక్టరెట్ నుంచి నిరంతరం మానిటరింగ్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కౌంటింగ్ ముగిసిన తర్వాత ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ సందర్భంగా మాచారెడ్డి మండలం




చుక్కాపూర్ జెడ్పీహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం సందర్శించి, పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ అధికారులు ఎన్నికల నియమావళి మేరకు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. గ్రామం లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి సాధారణ పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ లతో కలిసి పోలింగ్ సరళి పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

గుంటూరు పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి : తుంగ రేణుక, యాదగిరి

**నర్మెట్ట(అక్షర రేఖ)డిసెంబర్ :12** నర్మెట్ట : మండల కేంద్రంలోని గుంటూరు పల్లి గ్రామ ప్రజలు ఆదరించి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని గుంటూరు పల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తుంగ రేణుక , యాదగిరి అన్నారు. గ్రామంలోని పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ, జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకవాత్ దన్వంతి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు. అర్హులైన వృద్ధులు వితంతువులు, గీతా కార్మికులు, వికలాంగులు, అందరికీ పించన్లు అందించే విధంగా కృషి చేస్తానని వెల్లడించారు. గ్రామంలో మురికి కాలువల సమస్యలు లేకుండా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ముందుంటానన్నారు. ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలన్న సంకల్పంతో సర్పంచ్ బరిలో నిలిచానని, అన్ని వర్గాల ప్రజలు ఆదరించి ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో



గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు అభిమానులు తదితరులు ప్రచారంలో పాల్గొనడం జరిగింది..

## కాంగ్రెస్ అభ్యర్థిని ఏకగ్రీవానికి కీలకపాత్ర పోషించిన దళితులపై దాడి.

గ్రామ కాంగ్రెస్ పార్టీ నుండి దాడి చేసిన వ్యక్తుల సస్పెండ్ చేసిన గ్రామ శాఖ అధ్యక్షులు బానోత్ సిమ్లా నాయక్

దళితుడి పై దాడి చేసిన మైనార్టీ వర్గం వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్.

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ తిరుమలాయపాలెం డిసెంబర్ 12** మండల పరిధిలోని హైదర్ సాయిపేట గ్రామపంచాయతీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆశీస్సులతో తంబూరి దయాకర్ రెడ్డి, రామసహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, సూచనల మేరకు బానోతు సిమ్లా నాయక్ ను కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించడంతో సిమ్లాకు అన్ని విధాలుగా సహకరిస్తూ ఆయన ఏకగ్రీవం కావడానికి పూర్తి సహకారం అందించిన కుర్నవల్లి మోహన్ రావు ను కులం పేరుతో దూషించి ఇంటిపై దాడి చేసి నువ్వు బానోత్ సిమ్లా నాయక్ ను ప్రోత్సహించడం ఏంటని ఇంటికి పై దాడి చేసి మహిళలు చిన్నపిల్లలు అని చూడకుండా విచక్షణ రహితంగా గొడ్డలితో కర్రలతో దాడి చేసిన మైనార్టీ వర్గానికి చెందిన షేక్ మసీద్, షేక్ అక్బర్, షేక్ రఫీ, షేక్ యాకుబ్ మియా, షేక్ నజర్ ల పై కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ క్రమశిక్షణ అతిక్రమణ చర్యలో భాగంగా ఐదుగురిని గ్రామ కాంగ్రెస్ పార్టీ నుండి తొలగిస్తున్నట్లు నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన బానోత్ సిమ్లా నాయక్ తెలిపారు. బాధితుడు కుర్నవల్లి మోహన్ రావు దళితుడు అని చూడకుండా కులం పేరుతో దూషించి ఇంటిపై దాడి చేసి నన్ను నా భార్య పై



హత్యా ప్రయత్నం చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి నాకు న్యాయం చేయాలని ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## ధార్మిక తాత్విక రహస్యాలను విస్తరిస్తున్న డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్

దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి



**జగిత్యాల, డిసెంబర్12, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణములోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో శృంగేరి శారద పీఠ ఆస్థాన పండితులు ప్రవచన నిధి సనాతన ధర్మ సవ్యసాచి డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి చే నిర్వహించబడుతున్న మహాభారత ప్రవచన మహా యజ్ఞం కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ యల్. రమణ తో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ మహాభారతంలోని ధార్మిక తాత్విక రహస్యాలను తెలియజేసే అద్భుత ప్రవచన కార్యక్రమాన్ని శృంగేరి శారదా పీఠ ఆస్థాన పండితులు శ్రీ బచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి చే జగిత్యాల పట్టణంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు మహాభారత ప్రవచనాల ద్వారా నేటి జీవితానికి అవసరమైన అనేక సందేశాలను జీవిత సత్యాలు జీవి మనుగడకు సంబంధించిన విషయాలను తెలియజేస్తాయి”తింటే గారలే తినాలి..వింటే భారతమే వినాలి” అన్న ఆర్యోక్తిని అనుసరించి భగవదనుగ్రహం ధర్మనురక్తి గల ప్రతి ఒక్కరూ ఈ ప్రవచనాలు విని తరించాల్సింది కోరారు. ఈ కార్యక్రమంలో టీవీ సూర్యం, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు ఆకు బత్తిని శ్రీనివాస్, దూరిశెట్టి మమత,సింగం పద్మ, మామిడాల కవిత మరియు జగదాలయ ఆధ్యాత్మిక బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు మరింత అభవృద్ధి

-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి



**జగిత్యాల, డిసెంబర్12, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా శుక్రవారం రోజున సారంగపూర్ మండలంలోని పోతారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి గుర్రం మహేశ్వరి-భీమలింగం ని కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటి ఇంటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి పంచాయతీ ఎన్నికల్లో గెలిపించాల్సింది కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలన్నీ నిర్వీర్యం అయ్యాయని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెండేళ్లుగా పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తోందని, రోడ్లు, పీఎం కిసాన్, మరుగుదొడ్ల నిర్మాణం, ఉపాధి హామీ పథకం, వీధి దీపాలు, డ్రైనేజీలు, స్మశానాల అభివృద్ధి వంటి పనులు కేంద్రం నిధులతోనే నిర్వహిస్తారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సడక్ యోజన, జాతీయ రహదారులు, 15వ ఆర్థిక సంఘం నిధులు అన్నీ గ్రామీణాభివృద్ధికే అందుతున్నాయని పేర్కొన్నారు. “గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బీజేపీని బలపరచండి” అని స్పష్టం చేశారు.గ్రామ పంచాయతీల అభివృద్ధి కేవలం కేంద్ర నిధుల ద్వారానే సాధ్యమని, అందుకు బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి కోరారు. ఈ కార్యక్రమంలో మద్ది వేణు,మద్ది చందు,గుగిల్లా సంతోష్, మద్ది రంజిత్, శ్రీధర్,మణి, తిరుపతి, వెంకటేష్,శ్రీకాంత్, వినీత్ మరియు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో కాలభైరవ అష్టమి కార్యక్రమం



**రాయికల్ మండలం, డిసెంబర్12 అక్షర రేఖ న్యూస్** రాయికల్ పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో శుక్రవారం రోజున శ్రీ కాలభైరవ అష్టమి సందర్భంగా పండితులు సత్యనారాయణ శర్మ, సాయి సుధీర్, భరత్ శర్మ ఆధ్వర్యంలో సాయప్ప ట్రస్ట్ అధినేత చెన్నమనేని హిమవంత రావు స్వామి చేతుల మీదుగా కలశ స్నాపన పూర్వక విశిష్ట అర్చన, కాలభైరవ హెూమం, దధిమాష పాయసాన్న నారికేళ కూష్మాండ బలి సమర్పణ ఘనంగా నిర్వహించారు.. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు, అయ్యప్ప దీక్షాపరులు, మహిళలు, యువకులు, మహిపాల్ రెడ్డి, రామకృష్ణ, రమేష్, లక్ష్మయ్య, కార్తీక్ గౌడ్, లింబాద్రిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చివరి రోజు ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న భూక్యా సురేష్ నాయక్





**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 12** ఖమ్మం రూరల్ మండలం కస్నా తండా గ్రామం లో సిపిఎం,జనసేనా పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బానోత్ పాపా మరియు వార్డ్ మెంబెర్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ చివరి రోజు గడప గడపకి ప్రచారం లో పాల్గొని తమ యొక్క విలువైన ఓటు ను కత్తెర గుర్తు పై వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించి ఇందిరమ్మ రాజ్యం లో ప్రజా పాలన లా గ్రామ అభివృద్ధి కి బాటలు వేయాలని ఓటర్లను కోరిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమం లో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బానోత్ పాపా, వార్డ్ మెంబెర్ అభ్యర్థులు,పాలేరు నియోజకవర్గ ఆత్మా కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారి,గ్రామ కాంగ్రెస్ నాయకులు,గ్రామ సిపిఎం నాయకులు, జనసేన నాయకులు, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, భద్ర చారీ, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదాల పట్ల పోలీసు అధికారులు అవగాహన కలిగి ఉండాలి.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
సమస్యల పరిష్కారం లో అధికారులు
వేగం, ఖచ్చితత్వం పాటించాలి
ప్రభుత్వ యంత్రాంగం పై విశ్వాసం
పెంచే విధంగా పని చేయండి
లిఐపిఎస్ ట్రైనీ అభ్యర్థులకు భూ వివాదాలు, శాంతిభద్రతలు,
భూ భారతి చట్టం నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా
అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ -12** భూ వివాదాలు, భూ చట్టాల పట్ల పోలీసు అధికారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా, ఐ.పి.ఎస్. ట్రైనీ అభ్యర్థులకు భూ వివాదాలు, శాంతి భద్రతల నిర్వహణపై ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రభుత్వ ప్రజా సేవలు, భూ సమస్యల పరిష్కార విధానాలు, కోర్టు వ్యవహారాలు, పోలీసు శాఖతో సమన్వయం, భూభారతి రెవెన్యూ చట్టాల అమలు వంటి కీలక అంశాలపై సమగ్రంగా వివరించారు. అవగాహన కార్యక్రమం అనంతరం "ప్రశ్నలు సమాధానాలు" సెషన్ నిర్వహించగా, శిక్షణ పొందుతున్న ఐపీఎస్ అధికారులు పాలనా పారదర్శకత, బాధ్యత, క్షేత్రస్థాయి సవాళ్లు, భూసంబంధిత పరిపాలనా మార్పులు, కోర్టు కేసులు తగ్గింపు వంటి అంశాలపై ప్రశ్నలు అడగగా, కలెక్టర్ వాటికి సమాధానాలు ఇస్తూ సమస్యలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్యాడర్ లో పని చేయడానికి ఎంపికైన ఐపీఎస్ అధికారులకు కలెక్టర్ ముందుగా అభినందనలు తెలిపారు. భూ వ్యవహారాలకు సంబంధించి కనీస పరిజ్ఞానం, అవగాహన పోలీసు అధికారులకు ఉండటం వల్ల శాంతిభద్రతల నిర్వహణలో చాలా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో 70 శాతం నేరాలు భూ వివాదాలకు సంబంధించి జరుగుతాయని, అర్బన్ ప్రాంతాలలో కూడా భూ వివాదాలతో నేరాలు పెరగడం పరిపాటి అవుతుందని అన్నారు. భూ వ్యవహారాలకు సంబంధించి కనీస అవగాహన పోలీసు అధికారులకు ఉంటే మరింత మెరుగ్గా శాంతిభద్రతలను పరిరక్షించే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. చారిత్రకంగా తెలంగాణ ప్రాంతంలో అనేక పోరాటాలు భూమికి సంబంధించి జరిగాయని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భూముల విలువలు చాలా పెరిగాయని, దీని వల్ల




చాలా వివాదాలు ఏర్పడుతున్నాయని అన్నారు. భూ వివాదాలకు సంబంధించిన కేసులను పోలీసులు ఎవరితో ఇంటారాక్ట్ కావాల్సి ఉంటుంది, ప్రస్తుతం అమలు అవుతున్న భూ భారతి చట్టం వంటి అంశాలను పోలీసు అధికారులు తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి జిల్లాకు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం అదనపు కలెక్టర్ రెవెన్యూ ప్రత్యేకంగా ఉంటారని కలెక్టర్ తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ ఉంటుందని, ప్రతి స్థాయి లో పోలీస్ అధికారులు, రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే మెరుగైన ఫలితాలు లభిస్తాయని అన్నారు. ఈ వీడియో సమావేశంలో పలు రాష్ట్రాల క్యాడర్ ట్రైనీ పోలీస్ అభ్యర్థులు సోహల్, మనీషా మెహ్రా, రాహూల్, అయేషా ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ నుండి పెద్ద ఎత్తున పాల్గొన్న ఉపాధ్యాయులకు


జిల్లా పంచాయతీ శాఖ తరపున
ప్రత్యేక ధన్యవాదాలు :
జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 12 (అక్షర రేఖా న్యూస్):** టీం వర్క్ తో అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా మొదటి విడత ఎన్నికలు సజావుగా ముగిసిందని ...ఈ నెల 14,17 వ తేదీన జరిగే రెండు, మూడవ విడత ఎన్నికలను కూడా అదే రీతిలో జరిగేలా పని చేయాలనీ... లిజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు రెండవ, మూడవ విడత ఎన్నికల నిర్వహణ మీద ఎంపీడీవో, తహసీల్దార్, , ఇతర పోలింగ్ అధికారులతో కలెక్టర్ శుక్రవారం గూగుల్ మీటింగ్ ద్వారా రివ్యూ చేసారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.టీం వర్క్ తో అన్ని శాఖల సమన్వయంతో పనిచేశారని, మొదటి విడత పోలింగ్ విజయవంతంగా పూర్తి చేసుకోవడానికి సహకరించిన అన్ని శాఖల సిబ్బందికి ముఖ్యంగా విద్యాశాఖ నుండి పెద్ద ఎత్తున పాల్గొన్న టీచర్లకు జిల్లా పంచాయతీ శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రెండవ, మూడవ విడత పోలింగ్ ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను సరిగ్గా నిర్వహించాలని..చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ పంపిణి జరగాలని, పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలని, ఓటింగ్ కి సంబందించి ఇచ్చే నివేదిక లన్ని పూర్తి సమాచారం తో ఉండాలన్నారు ఈ అంశం మీద అక్కడ ఉండే పోలింగ్ అధికారులు ఓటర్ల కు తెలియజేయాలన్నారు పోలింగ్ అయిపోగానే...రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. కౌంటింగ్ ప్రక్రియ జాగ్రత్త గా జరగాలని.. వేగవంతం గా జరిగేందుకు అవసరమగు సిబ్బంది ని నియమించుకోవాలన్నారు. ఉప సర్పంచ్ ఎన్నిక




ప్రక్రియ కూడా వెంటనే అయిపోవాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ, మండల స్పెషల్ అధికారులు సమన్వయముగా పని చేసి పోలింగ్ ప్రశాంత వాతావరణం లో జరిగేలా కృషి చేయాలన్నారు

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



నాగోల్ డివిజన్ ఇంద్రప్రస్థ కాలనీ ఫేస్-2 లో బిజెపి సీనియర్ నాయకులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో వారి నివాసం నందు అయ్యప్ప మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు పల్లె మహేష్ గౌడ్ గురు స్వామి సమక్షంలో జరిగిన ఈ మహా పడిపూజలో సుర్వి మని చరణ్ గౌడ్ తో పాటు 500 మందికి పైగా అయ్యప్ప స్వాములు పాల్గొని హరహరినామ కీర్తనలతో భజనలతో మారు మోగింది. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో భక్తులు పాల్గొని స్వీకరించారు.

## కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

యూత్ కాంగ్రెస్ నాయకులు పాతకాల ప్రవీణ్



**జమ్మికుంట, డిసెంబర్ 12, అక్షర రేఖ :** గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గుర్తులపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని యూత్ కాంగ్రెస్ నాయకులు పాతకాల ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని చెప్పారు. స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి గృహ జ్యోతి పేరిట 200 యూనిట్ల ఉచిత కరెంటు, నిరుపేదలకి ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు, రైతులకు రైతు భరోసా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జమ్మికుంట మండలంలోని స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో గ్రామస్తులందరూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

## బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ లను గెలిపించాలి

:మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ
అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 12(అక్షర రేఖా న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మీద ,పరిపాలన పట్ల అవగాహన లేకపోవడం ద్వారా రాష్ట్రం కుంటుపడుతుందని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆరోపించారు.గ్రామపంచాయతీ రెండో విడత సర్పంచి ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే, పద్మ దేవేందర్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి ఇల్లు తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మెదక్ మండలం ఖాజిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నిరుడు దుర్గయ్యను కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. ఖాజిపల్లి గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారని చూపించాలంటే ఇక్కడ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.ది6 గ్యారంటీలు, 420 హామీలను ఇవ్వకుండా నమ్మించి ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి పరిపాలన వల్ల రాష్ట్ర ప్రజలు ,పల్లెలు ఆగమవుతున్నాయని ఆరోపించారు. కేసీఆర్ 10 ఏళ్ల పరిపాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తామని రుణమాఫీ



చేయలేదన్నారు.అలాగే వృద్ధులకు 4,000 పెన్షన్ ఇస్తామని చెప్పి 24 నెలలు గడిచిన ఇవ్వలేదనీ పేర్కొన్నారు. 24 నెలల్లో వృద్ధులకు ఇవ్వాల్సిన 48 వేల రూపాయలు ప్రతి ఒక్క వృద్ధునికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చినంక ఓట్లు అడగాలనీ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎమ్మెల్యే పదవినీ త్యాగం చేసి రాష్ట్ర సాధన కోసం కృషి చేశామని పేర్కొన్నారు. గెలిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచుల తరపున ఉంటూ గ్రామంలో ఉన్న సమస్యల కోసం పాటుపడతామని ఈ సందర్భంగా తెలిపారు. జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో, వచ్చే ఎంపిటిసి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి దెబ్బ పెట్టాలని ఓటర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి, మెదక్, హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ కిష్టయ్య,నాయకులు వెంకట్ రావు, నాగులు, బాలయ్య కిషన్, సిద్దు, శ్రీకాంత్ యాదగిరి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాగారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రణవ్..



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి
గ్రామ సమస్యలకు పరిష్కారం చూపెట్టండి
పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి
గెలిచినా, ఓడినా ప్రజల మధ్యే ఉంటున్నా...
సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తా..

**జమ్మికుంట, డిసెంబర్ 12, అక్షర రేఖ :** పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని, గెలిచినా, ఓడినా ప్రజల మధ్య ఉంటూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తున్నానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం రోజున జమ్మికుంట మండలం నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రదీప్-మమత తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొనీ, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. డప్పు చప్పుళ్ళతో, మంగళ హారతులతో గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నాగారం గ్రామంలోనీ అంజన్నస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, ఏ ఎన్నిక ప్రచారం అయినా ఇక్కడి నుండే ప్రారంభిస్తున్నామని, హుజూరాబాద్ నియోజకవర్గానికి ఈశాన్యాంగా ఉన్న ఈ ప్రాంతం, ఇక్కడి ఆంజనేయ స్వామి అత్యంత మహిమ కలిగినదని, స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని. రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల, గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన మాజీ సర్పంచ్ ఆకుల బిక్షపతి



**అక్షర రేఖ ప్రతినిధి యాచారం డిసెంబర్ 12 2025** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని యాచారం మండలంలోని చింతుల్ల గ్రామ లో గతంలో సిపిఐ ఎం పార్టీ సర్పంచ్ గా పనిచేసే గ్రామాన్ని అభివృద్ధి చేసి పార్టీ క్రియాశీలంగా పనిచేసే కొన్ని అనివార్య కారణాల ద్వారా కొంతకాలంగా సిపిఎం పార్టీకి దూరంగా ఉండి టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లినలికామ్రేడ్ ఆకుల బిక్షపతి తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సిపిఎం పార్టీ సర్పంచులుగా గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాల ద్వారా గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఘనత సిపిఎం పార్టీకే ఆచరిత్ర దక్కిందని అన్నారు. సిపిఎం పార్టీ బలపరిచి న అభ్యర్థి కామ్రేడ్ సోమర్తి జగన్ ను గ్రామ ప్రజలు అధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఎం జె వినోద్ కుమార్. శాఖ కార్యదర్శిలు భగత్. మహేందర్ పార్టీ పార్టీ నాయకులు విజయకుమార్ గోపిక బాలయ్య అరుణ్ కుమార్ అడ్వకేే. బుగ్గ రాములు జంగయ్య మాజీ సర్పంచ్ పద్మ పార్టీ సభ్యులు మహిళా సంఘం నాయకురాలు మస్కు అరుణ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం జె ప్రకాష్ మహిళలు యువకులు, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నూతనంగా ఎన్నికైన సర్పంచులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.





**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 12** ఖమ్మం నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రఘునాథపాలెం మండలంలో అత్యధిక గ్రామ పంచాయతీ లు గెలుపోందిన సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.. ?? అత్యధిక స్థానాలు గెలిపోందిన సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని శాలువా కప్పి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఘనంగా సత్కరించారు.

## రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూరు శాతం ఓటింగ్లో ప్రజలు పాల్గొనాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 12(అక్షర రేఖా న్యూస్):** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 14వ తేదీన జరగనున్న 2వ విడత పోలింగ్ నిర్వహణ కొరకు ఎన్నికల సామాగ్రిని కేటాయించిన ప్రకారం ప్రణాళికాబద్ధంగా పంపిణీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మెదక్ కేంద్రంలో ఏర్పాటు చేసిన 2వ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నూరు శాతం ఓటింగ్ లక్ష్యంగా ప్రజలు ఓటింగ్ లో పాల్గొనాలని తెలిపారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 13వ తేదీన అధికారులు నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. , పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ ద్వారా సమైక్యగా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని, ఈ నెల 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, అధికారులు, మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,

మాజీ మంత్రులు తన్నీరు,తలసాని, మహమూద్ అలీ తదితర ప్రముఖులతో పాటు ఏస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ తో భేట



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 12** ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,సమాజ్ వాదీ పార్టీ అధినేత,లోకసభ సభ్యులు అఖిలేష్ యాదవ్ శుక్రవారం హైదరాబాద్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం రాత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావును బంజారాహిల్స్ నందినగర్ లోని నివాసంలో కలిశారు.నందినగర్ వద్ద బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితర ప్రముఖులు అఖిలేష్ యాదవ్ కు పుష్పగుచ్ఛమిచ్చి, శాలువాతో సత్కరించి ఆత్మీయ స్వాగతం పలికారు.అనంతరం ఆయన బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్,మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు,తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, ఎంపీ రవిచంద్ర తదితర ప్రముఖులతో భేటీ అయ్యారు.సుమారు గంటన్నర పాటు జరిగిన ఈ సమావేశంలో వారు దేశంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులను గురించి చర్చించారు.ఏస్పీ అధినేత అఖిలేష్ యాదవ్,ఆయనతో పాటు వచ్చిన నాయకులను కేటీఆర్, హరీష్ రావు, శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీలు శాలువాలతో సత్కరించి,జ్ఞాపికలు బహుకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్,కాలేరు వెంకటేష్,మాధవరం కృష్ణారావు, బండారు లక్ష్మారెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి,బీసీ కమిషన్ మాజీ సభ్యులు కోతి కిశోర్ గౌడ్, పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.ఆ తర్వాత కేటీఆర్, అఖిలేష్ యాదవ్ లు విలేకరులతో మాట్లాడారు.

# అత్యధికమే..

-మొదటిపేజీ తరువాయి

పూడ్చుకోవాలని యోచిస్తోంది. సంఖ్యాపరంగా చూస్తే బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు వెయ్యికి పైగా పంచాయతీల్లో గెలవడంపై కూడా పార్టీ అంతర్గత విశ్లేషణల్లో నిమగ్నమైంది. దీనిపై టీపీసీసీ నేత ఒకరు మాట్లాడుతూ 'గ్రామ స్థాయి ఎన్నికల్లో పార్టీల కంటే ప్రత్యర్థుల పనితీరు ఎక్కువగా ఫలితాలనిస్తుందని అన్నారు. బీఆర్ఎస్‌కు 1000 పంచాయతీలు రావడంలో పెద్దగా ఆశ్చర్యం లేదని, రాష్ట్రంలో బీఆర్ఎస్ రెండోసారి గెలిచిన తర్వాత ఆ పార్టీ అత్యంత పటిష్టంగా ఉన్నప్పుడు జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులు 2,700 మంది గెలిచారని గుర్తు చేశారు.

గ్రామాల్లో అనేక సమీకరణలుంటాయని, ఆ నేపథ్యంలో కొన్నిచోట్ల ప్రతిపక్షాలకు కూడా ఎక్కువగా అవకాశాలుంటాయని, ఆ కోణంలోనే బీఆర్ఎస్ గెలిచి ఉంటుంది తప్ప తమ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకతతో కాదని ఆయన విశ్లేషించారు. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో తొలివిడత ఫలితాల విషయంలో కాంగ్రెస్ పార్టీలో సంతోషం కనిపిస్తోంది. స్థానిక ఎన్నికల సమయానికి ఆశించిన మేరకు బలం పుంజుకున్నామని, ఈ జోరును భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని నేతలంటున్నారు.

**రెండు దశలకు మరింత పకడ్బందీగా..**

తొలివిడత పోలింగ్ సరళి, ఫలితాలను బేరీజు వేసుకుంటున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం రానున్న రెండు దశల ఎన్నికలకు మరింత జాగ్రత్తగా, పకడ్బందీగా ముందుకెళ్లాలని భావిస్తోంది. తొలి విడత ఫలితాలపై ఆరా తీసిన సీఎం రేవంత్‌రెడ్డి 2, 3వ విడత ఎన్నికలపై మరింత దృష్టి సారించాలని రాష్ట్ర మంత్రులకు సూచించారు. తొలి విడతలో మంచి ఫలితాలు సాధించామని, రెండు, మూడు విడతల్లో కూడా ఇంతకుమించి ఫలితాలు సాధించేలా ప్రత్యేక దృష్టితో పనిచేయాలని కోరారు. పార్టీ శ్రేణులను పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ఆయన ఆదేశించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**కాంగ్రెస్‌కు 57.32% సీట్లు**

మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాలతో కలిపి కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2,425 స్థానాల్లో విజయం సాధించారు. మొత్తం 4,230 స్థానాలకుగాను ఆ పార్టీ 57.32 శాతం గ్రామ పంచాయతీలను దక్కించుకుంది. భారత రాష్ట్ర సమితి (భారాస) బలపరిచిన అభ్యర్థులు 1,168 స్థానాలు(27.6%) గెలిచారు. భాజపా 189 (4.5%) స్థానాలలో విజయం సాధించింది. సీపీఎం 24(0.54%) సీట్లు, సీపీఐ 23(0.57%) స్థానాలను గెలుచుకుంది. స్వతంత్రులు 401 స్థానాలు (9.47%) పొందారు. ఎన్నికలు జరిగిన 4,230 గ్రామాల్లో ఓట్ల లెక్కింపు తుది ఫలితాలను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది.

**కాంగ్రెస్ నివేదికలో 60.69 శాతం...**

ఏకగ్రీవాలతో కలిపి తమ పార్టీ మద్దతుదారులు 60.69 శాతం స్థానాలను సాధించారని కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. దీని ప్రకారం మొత్తం 2,567 పంచాయతీలను కైవసం చేసుకున్నట్లు ఆ పార్టీ తెలిపింది. సిద్దిపేట మినహా మిగిలిన అన్ని జిల్లాల్లోనూ కాంగ్రెస్ హవా నడిచింది. అత్యధికంగా ఆ పార్టీ నల్గొండ జిల్లాలో 211 సర్పంచి స్థానాలను గెలిచింది. వికారాబాద్ (179), ఖమ్మం (137), నిజామాబాద్ (134), మెదక్ (111) జిల్లాల్లోనూ ఆ పార్టీ వందకు పైగా స్థానాలను పొందింది. విపక్ష భారాస కంటే నిజామాబాద్ జిల్లాలో 119 సీట్లు, నల్గొండలో 112, వికారాబాద్‌లో 108, ఖమ్మంలో 99, జోగులాంబ గద్వాల జిల్లాలో 78 స్థానాలను అధికంగా గెలిచింది.

**భారాస**

సిద్దిపేట జిల్లాలో ఆ పార్టీ 71 స్థానాలను గెలిచింది. కాంగ్రెస్ (66) కంటే అయిదుస్థానాలు అధికంగా సాధించింది. మహబూబ్‌నగర్, జగిత్యాల, కుమురంభీం, వనపర్తి, హనుమకొండ, రంగారెడ్డి, సంగారెడ్డిలలోనూ పోటీనిచ్చింది. అన్నింటికంటే అతి తక్కువగా జోగులాంబ గద్వాల జిల్లాలో ఆ పార్టీకి 8 స్థానాలు మాత్రమే దక్కాయి. ములుగు, నారాయణపేట జిల్లాల్లో పది చొప్పున, నిజామాబాద్‌లో 15 స్థానాలు మాత్రమే దక్కాయి.



**భాజపా...**

భద్రాద్రి, ఖమ్మం, ములుగు, మెదక్, పెద్దపల్లి జిల్లాల్లో ఆ పార్టీ బోణీయే కొట్టలేదు. జనగామ, వరంగల్ జిల్లాలో ఒక్కో స్థానం మాత్రమే పొందింది. పార్టీ ఎంపీ ఉన్న మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు స్థానాలకే పరిమితమయింది. అత్యధికంగా కామారెడ్డి జిల్లాలో 23 స్థానాలు గెలిచింది. నిర్మల్ 18, నిజామాబాద్ 16, కరీంనగర్ 13, సిద్దిపేట 11 స్థానాలలో విజయం సాధించింది.

**సీపీఎం, సీపీఐకి**

సీపీఎం ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 10 స్థానాలు గెలిచింది. భద్రాద్రిలో 9, నల్గొండలో 2, మహబూబ్‌నగర్, సూర్యాపేట, యాదాద్రిలలో ఒక్కొక్కటి దక్కించుకుంది. సీపీఐకి ఎక్కువగా భద్రాద్రి జిల్లాలో 8 స్థానాలు ఖమ్మంలో 5, నల్గొండలో 4, యాదాద్రిలో 2, నాగర్‌కర్నూల్, హనుమకొండ, వికారాబాద్, సంగారెడ్డిలలో ఒక్కొక్కటి చొప్పున గెలిచింది.

**స్వతంత్రుల ఉనికి**

రాష్ట్రంలో అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో 31 మంది గెలిచారు. నిజామాబాద్‌లో 19, కరీంనగర్ 16, కుమురంభీం, సిద్దిపేటలలో 15 చొప్పున, కామారెడ్డి, నల్గొండ, నిర్మల్‌లలో 14 చొప్పున, భద్రాద్రిలో 13, సంగారెడ్డి, వికారాబాద్‌లలో పది చొప్పున విజయం సాధించారు. వనపర్తి జిల్లాలో ప్రధాన పార్టీలకే సీట్లన్నీ దక్కాయి.

# పోలవరం-నల్లమలసాగర్‌పై సుప్రీంకు!

హైదరాబాద్

పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో కేసు వేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుంది. పోలవరం%-%బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును పక్కనపెట్టిన ఏపీ ప్రభుత్వం తాజాగా పోలవరం%-%నల్లమలసాగర్‌ను తెరపైకి తీసుకొచ్చింది. అంతేకాకుండా గోదావరి%-%కావేరి అనుసంధానాన్ని నల్లమలసాగర్ నుంచే చేపట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలో ఏపీ చర్యలను అడ్డుకొనే ప్రయత్నాల్లో తెలంగాణ ప్రభుత్వం ఉంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా కేంద్రానికి లేఖలు కూడా రాసింది. పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ)కి కూడా ఫిర్యాదు చేసింది. తాజాగా ఈ అంశాన్ని న్యాయస్థానం ద్వారా అడ్డుకోవాలనే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ కేసులో తెలంగాణ తరఫున వాదించాలని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీని నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శనివారం ఢిల్లీలో కలిసి కోరనున్నారు.

ఏపీతోపాటు కేంద్ర ప్రభుత్వాన్ని, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, సీడబ్ల్యూసీని ప్రతివాదిగా చేర్చి కేసు వేయాలని సింఘ్వీకి ఉత్తమ్ సూచించనున్నారు.



ప్రస్తుతం అంతర్రాష్ట్ర నదీ జలాల అంశాలపై మరో న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ వాదిస్తున్నారు. ఆయన స్థానంలో సింఘ్వీకి అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**ప్రాజెక్టు డీపీఆర్‌కు ఏపీ టెండర్లు..**

పోలవరం%-%నల్లమలసాగర్ ప్రాజెక్టు ప్రాథమిక సాధ్యాసాధ్యాల నివేదిక (పీఎస్ఆర్)ను ఏపీ ప్రభుత్వం కేంద్ర జలశక్తి శాఖతోపాటు సీడబ్ల్యూసీకి అందించి మదింపు చేయిస్తోంది. మరోవైపు ప్రాజెక్టు డీపీఆర్‌ను సిద్ధం చేయడానికి వీలుగా గత నెలలోనే టెండర్లు పిలిచింది. పోలవరం నుంచి నల్లమలసాగర్‌కు తొలిదశలో... నల్లమలసాగర్ నుంచి సోమశిలకు రెండోదశలో... ఆ తర్వాత కావేరికి తరలించాలని యోచిస్తోంది.

**కేంద్రం సంకేతాల నేపథ్యంలో..**

గోదావరి%-%కావేరి అనుసంధాన ప్రాజెక్టులో భాగంగా ఇచ్చంపల్లి వద్ద రిజర్వాయర్ కట్టి నీటిని తరలించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. సమ్మక్కసాగర్ (తుపాకులగూడెం) నుంచి నీటి తరలింపునకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమ్మతి తెలపగా... కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇచ్చంపల్లి వద్ద రిజర్వాయర్ కట్టి అక్కడి నుంచి నీటిని తరలించాలని సూచించింది. అంతేకాకుండా ఇచ్చంపల్లి బ్యాక్‌వాటర్ నుంచి 200 టీఎంసీల వరద జలాలను వాడుకోవడానికి అవకాశం ఇవ్వాలని ప్రతిపాదించింది. తెలంగాణ కొన్ని షరతులతో ఇచ్చంపల్లికి అంగీకరించగా ఏపీ మాత్రం బేషరతుగా పోలవరం%-%నల్లమలసాగర్%-%సోమశిల%-%కావేరి అనుసంధానం చేపట్టాలని కేంద్రాన్ని కోరడం.. అందుకు కేంద్రం సానుకూల సంకేతాలు ఇవ్వడంతో దీన్ని అడ్డుకొనే ప్రయత్నాల్లో తెలంగాణ ఉంది.

# మురుగు కాల్వలో 400 బ్యాలెట్ పేపర్లు!

చిట్యాల

తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థికి ఓటు వేసిన 400 బ్యాలెట్ పేపర్లు మురుగు కాల్వలో ప్రత్యక్షమయ్యాయి! బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసిన ఈ బ్యాలెట్ పేపర్లలో కొన్ని కాలిన స్థితిలో ఉన్నాయి! నల్లగొండ జిల్లా చిట్యాల మండలం చినకాపర్తి గ్రామంలో శుక్రవారం వెలుగు చూసిన ఈ ఘటన కలకలం సృష్టించింది. చినకాపర్తి పంచాయతీ జనరల్‌కు రిజర్వు కాగా, 12 వార్డుల్లో 2,469 ఓట్లు ఉన్నాయి. ఈ నెల 11న 2,254 మంది తమ ఓటుహక్కు వినియోగించుకోగా, కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుడు ఆవుల సుందర్ సర్పంచ్‌గా గెలుపొందారు. పోలింగ్ నిర్వహించిన ప్రభుత్వ పాఠశాల పక్కనే ఉన్న మురుగు కాల్వలో శుక్రవారం స్థానికులు బ్యాలెట్ పేపర్లను గుర్తించారు. సీపీఐ, బీజేపీలు బలపరిచిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బిక్షం కత్తెర గుర్తుపై స్వస్తిక్ ముద్రతో ఓటు వేసిన కొన్ని బ్యాలెట్ పేపర్లు, సగం కాలిన స్థితిలో ఉన్న మరికొన్నింటిని గమనించారు. మొత్తం 400 బ్యాలెట్ పేపర్లు ఉండడంతో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డిలకు తెలియజేశారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని కత్తెర గుర్తుపై స్వస్తిక్ ముద్రతో ఓటేసిన బ్యాలెట్ పేపర్లను, పక్కనే పడేసి ఉన్న బ్యాలెట్ పేపర్లతో విద్యార్థులు ఆడుకోవడం, చింపివేయడం మరికొన్నింటిని డ్రైనేజీలో కట్టలుగా పడేయడాన్ని గుర్తించారు. విషయం తెలుసుకున్న నల్లగొండ ఆర్డీవో



యానాల అశోక్‌రెడ్డి అక్కడికి చేరుకుని బ్యాలెట్ పేపర్లు బహిరంగ ప్రదేశంలో లభించడాన్ని పరిశీలించి.. జిల్లా కలెక్టర్‌కు, ఎన్నికల అధికారులకు సమాచారం ఇచ్చారు.

**ఎన్నికను రద్దు చేయాలి**

చినకాపర్తి సర్పంచ్ ఎన్నికను రద్దు చేయాలని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి వారు సంఘటనా స్థలానికి చేరుకుని బ్యాలెట్ పేపర్లను పరిశీలించారు. చిన్నకాపర్తి సర్పంచ్ ఎన్నికను రద్దు చేసి తిరిగి ఎన్నిక నిర్వహించాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కాగా, బ్యాలెట్ పత్రాలు బయటికొచ్చిన సంఘటనలో స్టేజ్-2 ఆర్వోను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఘటనపై విచారణ జరిపేందుకు నల్లగొండ ఆర్డీవోను నియమించినట్లు తెలిపారు. పోలైన బ్యాలెట్ పేపర్లను బయటకు తీసుకొచ్చిన గుర్తుతెలియని వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు. మిగిలిపోయిన బ్యాలెట్ పత్రాలన్నింటినీ ఆర్డీవో సమక్షంలో భద్రపరచాలని, దాన్ని వీడియో తీయాలని ఆదేశించారు.

## తెలంగాణ గజగజ..!

తెలంగాణ చలి గుప్పిట్లోకి వెళ్లిపోయింది. రాష్ట్రవ్యాప్తంగా అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాయంత్రం 5-6 గంటల నుంచే చలి మొదలవుతోంది. ఉదయం 8 దాటినాతగ్గడం లేదు. గురువారం రాత్రి 28 జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 9.8 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయి. దీన్నిబట్టే చలి తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. గురువారం రాత్రి రాష్ట్రంలోనే అత్యల్పంగా సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 5.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయ్యింది. రంగారెడ్డి జిల్లా రెడ్డిపల్లెలో 6, హైదరాబాద్ శివార్లలోని శేరిలింగంపల్లి, సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంతాల్లో 6.3 డిగ్రీల ఉష్ణోగత్రలు రికార్డయ్యాయి. 2014 డిసెంబరు 28న కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో అత్యల్పంగా 1.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది. ప్రస్తుత చలి తీవ్రత చూస్తుంటే ఈ ఏడాది కూడా ఆ స్థాయికి రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.

**వణుకుతున్న హైదరాబాద్**

రాజధాని హైదరాబాద్‌లోనూ ఈసారి చలి తీవ్రత అధికంగానే ఉంది. ఏడేళ్ల క్రితం డిసెంబరులో నగరంలో కనిష్ట ఉష్ణగ్రతలు 6.3 డిగ్రీలకు పడిపోయాయి. మళ్లీ శుక్రవారం ఉదయం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, శేరిలింగంపల్లిలో 6.3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మౌలాలిలో 7.1, రాజేంద్రనగర్‌లో 7.7, శివరాంపల్లిలో 8.8, గచ్చిబౌలిలో 9.1 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కాగా, 1946 జనవరి 8న హైదరాబాద్‌లో అత్యల్పంగా 6.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు గణాంకాలు చెబుతున్నాయి.

**రాష్ట్రవ్యాప్తంగా 11 డిగ్రీల్లోపే**

గురువారం రాత్రి రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత అధికంగానే ఉంది. ఐదు జిల్లాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు 10-11 డిగ్రీల మధ్య నమోదవ్వగా, మిగిలిన అన్నిచోట్ల 9.8 డిగ్రీలలోపు రికార్డు అయ్యాయి. రాబోయే మూడు రోజులపాటు పగటి ఉష్ణోగ్రతలు సైతం 27-29 డిగ్రీల మధ్య నమోదవుతాయని తెలిపింది.. ఈ నెల 18-22 తేదీల మధ్య రాత్రిపూట ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

**చలికి తోడు పొగమంచు**

చలి తీవ్రతకు తోడు ఉదయం వేళల్లో భారీగా పొగమంచు కురుస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో రెండు రోజులపాటు పరిస్థితి ఇలాగే ఉంటుందని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.

## మెస్సి.. మెస్సి..

-మొదటిపేజీ తరువాయి

ఉప్పల్ స్టేడియంలో సందడి చేయనున్నాడు. కోల్‌కతా పర్యటన ముగించుకుని సాయంత్రం 4 గంటలకు మెస్సి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటాడు.

అక్కడి నుంచి కట్టుదిట్టమైన భద్రత నడుమ నేరుగా తాజ్ ఫలక్‌నుమా హోటల్‌కు వెళ్తాడు. అక్కడ 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమం తర్వాత రాత్రి 7 గంటలకు మెస్సి, లూయిస్ సువారెజ్ (ఉరుగ్వే), రోడ్రిగో డి పాల్ (అర్జెంటీనా) ఉప్పల్ స్టేడియానికి వస్తారు. ఒక గంట పాటు మెస్సి స్టేడియంలో ఉంటాడు. ముందుగా 20 నిమిషాల పాటు ఎగ్జిబిషన్ మ్యాచ్ జరుగనుంది. ఏడుగురు చొప్పున సింగరేణి ఆర్ఆర్-9, అపర్ణ మెస్సి ఆల్ స్టార్స్ జట్ల తరఫున చిన్నారులు ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడతారు. చివరి అయిదు నిమిషాల ఆటలో రేవంత్‌రెడ్డి, మెస్సి పాల్గొంటారు. మ్యాచ్ అనంతరం చిన్నారులకు మెస్సి చిట్కాలు చెప్పనున్నాడు. పెనాల్టీ షూటౌట్ విజేతలకు మెస్సి బహుమతులు అందజేస్తాడు. చివర్లో మెస్సిని రేవంత్ సన్మానిస్తారు.హైదరాబాద్‌లోనే రాత్రి బస చేయనున్న మెస్సి.. ఆదివారం తెల్లవారుజామున ముంబయికి వెళ్తాడు.మెస్సి రాకను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకుంది. సీఎం రేవంత్ స్వతహాగా ఫుట్‌బాల్ ఆటగాడు కావడం, ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో యంత్రాంగమంతా అప్రమత్తమైంది. వీలుచిక్కినప్పుడల్లా రేవంత్ ఫుట్‌బాల్ ప్రాక్టీస్ చేస్తుండటం..ఆ వీడియోలు, ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారడంతో మెస్సి పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మెస్సితో కలిసి రేవంత్ ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడతారన్న వార్తలు మరింత ఉత్సుకతను రేకెత్తిస్తున్నాయి.

**నేటి మధ్యాహ్నం రాహుల్ రాక**

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సైతం మెస్సిని ప్రత్యక్షంగా చూసేందుకు వస్తున్నారు. శనివారం మధ్యాహ్నం శంషాబాద్ విమానాశ్రయానికి రానున్న ఆయనను సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు కలవనున్నారు. అక్కడి నుంచి ఆయన తాజ్ ఫలక్‌నుమా హోటల్‌కు వెళ్తారు. అనంతరం ఉప్పల్ స్టేడియానికి వచ్చి మ్యాచ్ వీక్షించి... రాత్రికి దిల్లీ వెళ్తారు. రాహుల్‌గాంధీతో ఆయన మేనల్లుడు (ప్రియాంకాగాంధీ కుమారుడు) కూడా వస్తున్నారని కాంగ్రెస్ నేతలు తెలిపారు.

## హార్డ్‌డిస్క్‌ల కోణంలో..

-మొదటిపేజీ తరువాయి

వెలువడటంతోనే 2023 డిసెంబర్ 4న రాజీనామా చేశారు. ఆయన ఆదేశాల మేరకే ఆ రోజు రాత్రి ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్న టీఎస్ఎస్పీ హెడ్%-%కానిస్టేబుల్ కైతోజు కృష్ణతో కలిసి ఎస్ఐబీ కార్యాలయంలోకి వెళ్లానని, అధికారిక ట్యాపింగ్స్ జరిగే లాగర్ రూమ్ దగ్గర సీసీ కెమెరాలను ఆఫ్ చేయించానని మరో



నిందితుడు, ఎస్ఓటీ చీఫ్‌గా వ్యవహరించిన ప్రణీత్‌రావు వెల్లడించారు. ఈ వార్ రూమ్‌లో ఉన్న 17 కంప్యూటర్లలో ఉన్న వాటితోపాటు విడిగా భద్రపరిచిన 26 హార్డ్ డిస్క్‌ల్ని ధ్వంసం చేయడంతోపాటు మరో ఏడింటిని కొత్త వాటితో రీప్లేస్ చేసినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు.

ధ్వంసం చేసిన హార్డ్‌డిస్క్‌ల్ని మూసీ నదిలో పారేసినట్లు ప్రణీత్‌రావు అంగీకరించారు. ఇదంతా ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే చేసినట్లు అతడు వెల్లడించిన నేపథ్యంలో ఆ హార్డ్‌డిస్క్‌ల కోణంలో సిట్ ప్రశ్నలు సంధించింది. వీటికి ప్రభాకర్‌రావు స్పందిస్తూ నిర్ణీత కాలం తర్వాత డేటాను ధ్వంసం చేసే నిబంధన ఎస్ఐబీలో ఉందని, తమ వద్ద దేశ భద్రతకు సంబంధించిన, సున్నిత సమాచారం ఉంటుందని, అందుకే అలా చేస్తుంటామని చెప్పారు. అయితే నిబంధనల మేరకు కేవలం డేటాను డిలీట్ చేయాల్సి ఉండగా హార్డ్‌డిస్క్‌ల ధ్వంసం, రీప్లేస్ అనేది కేవలం ఆధారాలు మాయం చేయడానికే అని దర్యాప్తు అధికారులు స్పష్టం చేశారు. ఈ కారణంగానే ఫోన్లలో ఉన్న డేటాను డిలీట్ చేయడంతోపాటు ఐక్లౌడ్, క్లౌడ్‌ల పాస్‌వర్డ్స్‌ను మార్చేశారనే అనుమానం కలుగుతోందన్నారు. దీనికి స్పందించిన ప్రభాకర్‌రావు తాను ఎలాంటి ఆధారాల ధ్వంసానికీ ఆదేశాలు ఇవ్వలేదని పేర్కొన్నట్లు తెలిసింది. ప్రణీత్‌రావు వాంగ్మూలం ఆధారంగా అధికారులు మూసీ నది నుంచి, గ్రీన్‌లాండ్స్‌లోని ఎస్ఐబీ కార్యాలయం పరిసరాల నుంచీ కొన్ని ఆధారాలు గతంలో సేకరించారు. ఈ వివరాలను ప్రభాకర్‌రావు ముందు ఉంచి ప్రశ్నించగా, ఆయన నుంచి సరైన సమాధానాలు రాలేదని, దాటవేత ధోరణిలో మాట్లాడుతున్నారని అధికారులు చెబుతున్నారు.

బెదిరింపు వసూళ్లు, నగదు అక్రమ రవాణా తదితర అంశాలతోపాటు ఎవరి ఆదేశాల మేరకు ఈ నేరాలకు పాల్పడ్డారనే దానిపై ప్రశ్నించాలని నిర్ణయించారు. దీనికి సంబంధించిన ప్రశ్నలనూ సిద్ధం చేశారు. ప్రతి రెండు గంటలకు కాసేపు విరామం ఇస్తూ విచారించారు. ప్రభాకర్‌రావు కోరినప్పుడల్లా విశ్రాంతి, మందులు ఇస్తున్నామని, రోజూ ఎనిమిది నుంచి పది గంటలు ఆయన నిద్ర కోసం కేటాయిస్తామని సిట్ అధికారులు చెప్తున్నారు.

# ఈ నెల 14న ఏపిడీఎఫ్ కాన్-2025 సదస్సు

**హాజరుకానున్న 500 మంది వైద్యులు**

**డయాబెటీస్ నివారణపై 20 మంది జాతీయస్థాయి వక్తలు ప్రసంగాలు**

**జీఎల్‌పి ఎన్‌లాగ్‌తో ఉత్తమ ఫలితాలు**

**ఏపిడీఎఫ్ కాన్ ప్రెసిడెంట్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ యలమంచి సదాశివరావు**




విజయవాడ, మహానగర్

డయాబెటీస్ కారణంగా తలెత్తే అనేక రుగ్మతలు వాటి నివారణ తదితర అంశాలపై చర్చించేందుకు ఈ నెల 14న ఆదివారం విజయవాడ వేదికగా జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ డయాబెటీస్ ఫెడరేషన్(ఏపిడీఎఫ్ కాన్-2025), ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐ.ఎం.ఎ.) సంయుక్త ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏపిడీఎఫ్ కాన్ ప్రెసిడెంట్ అండ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ యలమంచి సదాశివరావు తెలిపారు. సదస్సు నిర్వహణకు సంబంధించిన వివరాలను వెల్లడించేందుకు సూర్యారావుపేటలోని వెంకటరత్నం వీధిలో ఉన్న ఆరిజన్ ఎండోక్రైన్ హాస్పటల్‌లో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సదాశివరావు మాట్లాడుతూ, లబ్బీపేటలోని హెూటల్ జీఆర్టీ గ్రాండ్‌లో జరిగే ఏపిడీఎఫ్ కాన్ సదస్సుకు 500 మంది ప్రముఖ వైద్యులు తరలివస్తారని, 20 మంది జాతీయ వక్తలు పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారు. జీఎల్‌పి ఎన్‌లాగ్ అందుబాటులోకి వచ్చాక డయాబెటీస్‌కు సంబంధించి ఉత్తమ ఫలితాలు కనబడుతున్నాయన్నారు. కొత్తగా వస్తున్న షుగర్ వ్యాధులు శరీరంలోని గుండె, కిడ్నీ తదితర అనేక ఆర్గాన్స్‌పైన ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. కొత్తగా వస్తున్న మందులు శరీరంలోని అన్ని ఆర్గాన్స్‌ను కాపాడతాయన్నారు. ధరల నియంత్రణ కూడా అదుపులో ఉన్నందున రోగులకు ఆర్థికంగా స్వాంతన కలుగుతుందని చెప్పారు. ప్రస్తుత పరిస్తితుల్లో స్థూలకాయం కూడా ఒక జబ్బు కింద పరిగణిస్తున్నామన్నారు. ఏపిడీఎఫ్ జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ యలమంచి ఐశ్వర్య మాట్లాడుతూ, అధిక షుగర్ కారణంగా గ్యాంగ్రీన్ సంభవించి పాదాలు తీసివేయకుండా లక్షలాది పాదాలను కాపాడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలల్లో మధుమేహం వల్ల సంభవించే దుష్ఫలితాలను ఆదిలోనే నివారించడం ముఖ్యమని అటువంటి వారికి సలహాలు, సూచనలు ఇస్తామన్నారు. అలాగే స్థూలకాయం ఉన్నవారు షుగర్ వ్యాధితో బాధపడుతుంటే వారికి ఏ విధంగా చికిత్స అందించాలి. షుగర్‌ను ఆదిలోనే ఎలా నివారించాలి, నోవల్ క్లస్టర్స్ వంటి అంశాలపై వక్తలు అనేక సూచనలు, సలహాలు ఇస్తూ ప్రసంగిస్తారని తెలిపారు. ఇన్సులిన్ కొత్త రకాలు వాటి పోకడలు గురించి వివరిస్తారని పేర్కొన్నారు. జీఎల్‌పీ ఎన్‌లాగ్ ఆవిష్కరణతో డయాబెటీస్ రోగులకు ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 10 కోట్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయన్నారు. సెమినార్‌లో భాగంగా డాక్టర్ ఎల్.శ్రీనివాస మూర్తికి గోల్డ్ మెడల్‌ను అందజేస్తున్నట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో డాక్టర్ యలమంచి హిమన, డాక్టర్ అమూల్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

# ఉన్నత విద్యకు ఒకే నియంత్రణ వ్యవస్థ

న్యూఢిల్లీ

దేశంలో ఉన్నత విద్యకు సంబంధించి ఒకే నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది. విశ్వవిద్యాలయ నిధుల సంఘం(యూజీసీ), అఖిల భారత సాంకేతిక విద్యా మండలి(ఏఐసీటీఈ), జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి(ఎన్‌సీటీఈ) వంటి సంస్థల స్థానంలో ఏకైక వ్యవస్థను తీసుకురాబోతున్నారు. ఈ మేరకు ఇప్పటికే ప్రతిపాదించిన హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా(హెచ్‌ఈసీఐ) బిల్లుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ బిల్లు పేరును 'వికసిత్ భారత్ శిక్షా అధిక్షణ్ బిల్లు'గా మార్చారు. సింగిల్ హైయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులేటర్ ఏర్పాటు చేయాలని నూతన జాతీయ విద్యా విధానంలో ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర మంత్రివర్గం శుక్రవారం సమావేశమైంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జన గణన, పంటలకు కనీస మద్దతు ధర, బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, కాలం చెల్లిన చట్టాల రద్దు సహా పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ వివరాలను కేంద్ర సమాచార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు తెలియజేశారు.

**మూడు ప్రధాన బాధ్యతలు**

ఉన్నత విద్య నియంత్రణను ఒకే ఒక్క వ్యవస్థ పరిధిలోకి తీసుకురావాలని నిర్ణయించడం ముఖ్యమైన సంస్కరణ అని నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యవస్థకు మూడు ప్రధాన బాధ్యతలు అప్పగిస్తారు. రెగ్యులేషన్, అక్రెడిటేషన్, ప్రమాణాలు నిర్దేశించడం. విద్యా సంస్థలకు నిధులు కేటాయించే అధికారం మాత్రం ఉండదని తెలుస్తోంది. నిధుల బాధ్యత ప్రభుత్వానిదే. అలాగే వైద్య, న్యాయ కళాశాలలు ఈ సింగిల్ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులేటర్ పరిధిలోకి వచ్చే అవకాశం లేనట్లు సమాచారం. హెచ్‌ఈసీఐ ముసాయిదా బిల్లు ఇప్పటికే సిద్ధమైంది. 'వికసిత్ భారత్ శిక్షా అధిక్షణ్ బిల్లు' పార్లమెంట్‌లో ఆమోదం పొందితే ఈ కమిషన్ సాకారం కానుంది.

**'ఉపాధి' పని దినాలు ఇకపై 125 రోజులు**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును 'పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజన'గా మార్చడానికి ఉద్దేశించిన బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద పనిదినాల సంఖ్యను ఏటా 100 నుంచి 125కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. కూలీలకు ప్రతి సంవత్సరం కనీసం 125 పని దినాలు కల్పించాల్సి ఉంటుంది.

**జన గణనకు రూ.11,718 కోట్లు**

దేశవ్యాప్తంగా జన గణన కోసం రూ.11,718 కోట్లు కేటాయించడానికి మంత్రివర్గం అంగీకారం తెలియజేసింది. ఈసారి డిజిటల్ రూపంలో జన గణన నిర్వహించబోతున్నారు. దాదాపు 30 లక్షల మంది ఎన్యుమరేటర్లు ఈ క్రతువులో పాల్గొంటారు. జన గణనతోపాటు కుల గణన నిర్వహించాలని ప్రభుత్వం గతంలోనే నిర్ణయించింది. రెండు దశలో కులగణన నిర్వహిస్తారు. మొదటి దశలో 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ దాకా హౌస్ లిస్టింగ్, హౌస్ సెన్సెస్ చేపడతారు. రెండో దశలో 2027 ఫిబ్రవరి నుంచి జన గణన ప్రారంభిస్తారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉండే జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో మాత్రం 2026 సెప్టెంబర్‌లోనే జన గణన ప్రారంభమవుతుంది. ప్రజల డేటా సేకరణ కోసం మొబైల్ యాప్‌ను ఉపయోగించబోతున్నారు. ఇది దేశ చరిత్రలోనే మొట్టమొదటి డిజిటల్ సెన్సెస్ అని చెప్పొచ్చు.

**బీమా రంగంలో 100% ఎఫ్‌డీఐలు**

దేశంలో బీమా రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు(ఎఫ్‌డీఐ) అనుమతించే బీమా చట్టాల(సవరణ) బిల్లు-2025ను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. ఈ బిల్లును ప్రస్తుత శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్నారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు పెద్దపీట వేయడం ద్వారా దేశంలో బీమా రంగం మరింత అభివృద్ధి సాధిస్తుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ప్రభుత్వం చెబుతోంది. ప్రస్తుతం బీమా రంగంలో 74 శాతం ఎఫ్‌డీఐలకు అనుమతి ఉంది. దీన్ని 100 శాతానికి పెంచబోతున్నారు

**బొగ్గు గనుల వేలానికి 'కోల్‌సేతు'**

పారిశ్రామిక అవసరాల కోసం బొగ్గు గనుల వేలం, ఎగుమతులకు అనుమతులు ఇచ్చే విషయంలో 'కోల్‌సేతు' వేదిక ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వేలంలో పారదర్శకతతోపాటు వనరుల సద్వినియోగానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశీయ వినియోగదారులు బొగ్గు కావాలంటే 'కోల్‌సేతు' ద్వారా వేలంలో పాల్గొనాల్సి ఉంటుంది. తవ్విన బొగ్గులో 50 శాతాన్ని విదేశాలకు ఎగుమతి చేసుకోవచ్చు. మిగతా 50 శాతం ఇక్కడే ఉపయోగించాలి.

**ఎండు కొబ్బరికి మరో రూ.445**

మిల్లింగ్ చేసిన ఎండు కొబ్బరికి కనీస మద్దతు ధర(ఎంఎస్పీ)ను కేంద్ర మంత్రివర్గం క్వింటాల్‌కు మరో రూ.445 పెంచింది. దీంతో 2026 సీజన్‌లో క్వింటాల్ ధర రూ.12,027కు చేరింది. ఇక మిల్లింగ్ చేయని ఎండు కొబ్బరి కనీస మద్దతు ధరను క్వింటాల్‌కు మరో రూ.400 పెంచింది. ఈ రకం కొబ్బరికి క్వింటాల్ ధర రూ.12,500కు చేరుకుంది. కొబ్బరి రైతులను ప్రోత్సహించడానికి, వారికి మరింత ఆదాయం దక్కేలా చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

**71 చట్టాలు రద్దు**

కాలం చెల్లిపోయిన 71 చట్టాల రద్దు బిల్లును కేబినెట్ ఆమోదించింది. ఇందులో 65 చట్టాలు సవరణ చట్టాలు, ఆరు అసలైన చట్టాలు ఉన్నాయి. బ్రిటిష్ కాలం నాటి చట్టం కూడా ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటిదాకా 1,562 పాత చట్టాలను రద్దు చేసింది. ప్రతిపాదిత రిపీల్ అండ్ అమెండ్‌మెంట్ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందితే.. రద్దయిన చట్టాల సంఖ్య 1,633కు చేరుకోనుంది.

# అక్కడ ఏదో తప్పు జరుగుతోంది!

న్యూఢిల్లీ

తమిళనాడులో జరిగిన కరూర్ తొక్కిసలాట ఘటన కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేసుల లిస్టింగ్, విచారణ విషయంలో మద్రాస్ హైకోర్టులో 'ఏదో తప్పిదం' జరుగుతోందని వ్యాఖ్యానించింది. కోర్టు అనుసరిస్తున్న నియమాలపై పరిశీలన చేస్తామని జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌ల ధర్మాసనం పేర్కొంది. కేసుల లిస్టింగ్, విచారణకు సంబం?ధించి అనుసరిస్తున్న నియమాలపై మద్రాస్ హైకోర్టు నుంచి సమాధానం కోరింది. మద్రాస్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ అందించిన నివేదిక అనంతరం సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీకి చెందిన కేసులో మద్రాస్ హైకోర్టు రిజిస్ట్రార్‌ను ఇంప్లీడ్ చేస్తూ నోటీసులు జారీచేసింది. కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్ ఏర్పాటుపై మద్రాస్ హైకోర్టు ఆదేశాలు ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ విజయ్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై అంతకుముందు విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం మద్రాస్ హైకోర్టు చెన్నై బెంచ్ తీరుపై కీలక ప్రశ్నలు, అభ్యంతరాలు లేవనెత్తింది. రోడ్‌షోలు నిర్వహించడానికి మార్గదర్శకాలు కోరుతూ పిటిషన్ దాఖలైతే.. సిట్‌తో దర్యాప్తు చేయాలని ఆదేశించడాన్ని తప్పుబట్టింది. అంతేకాకుండా ఈ ఉత్తర్వులు



అంతకుముందు సీబీఐ దర్యాప్తునకు మదురై బెంచ్ తిరస్కరిస్తూ ఇచ్చిన తీర్పునకు విరుద్ధమని పేర్కొంది. కరూర్ తొక్కిసలాట ఘటనపై ఒకే హైకోర్టుకు చెందిన రెండు బెంచ్‌ల నుంచి విరుద్ధమైన తీర్పులు రావడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. సమగ్ర నివేదిక ఇవ్వాలని హైకోర్టును ఆదేశించింది.

## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ధర్మేంద్ర ప్రధాన్?

న్యూఢిల్లీ

భారతీయ జనతా పార్టీకి త్వరలో కొత్త జాతీయ అధ్యక్షుడు రానున్నారు. డిసెంబర్ 19న పార్లమెంట్ సమావేశాలు పూర్తయిన వెంటనే నూతన అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియను వేగిరం చేస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. 29 రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికల ప్రక్రియ పూర్తికాగా ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక పార్టీ అధ్యక్షుల ఎంపిక మాత్రమే పెండింగ్‌లో ఉందని ఈ వర్గాలు తెలిపాయి. ఆదివారం నాటికి యూపీ బీజేపీ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియ పూర్తవుతుందని, కర్ణాటకలో పార్టీ అధ్యక్షుడి ఎంపిక పెండింగ్‌లో పెట్టే అవకాశాలున్నాయని తెలుస్తోంది. యూపీలో డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్యకు పార్టీ అ??ధ్యక్షుడయ్యేందుకు అత్యధిక అవకాశాలున్నాయని, ఇతర ఓబీసీ నేతలు పంకజ్ చౌదరి, బీఎల్ వర్మ, సాధ్వీ నిరంజన తదితరుల పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ శనివారం పార్టీ ఎన్నికల పరిశీలకుడుగా లక్నో వెళ్లిన తర్వాత నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి యూపీ బీజేపీ చీఫ్ పదవికి నామినేషన్ వేస్తారని సమాచారం. ఆదివారం యూపీ బీజేపీ అధ్యక్షుడి పేరును ప్రకటిస్తారు. కర్ణాటకలో లింగాయత్ నేత జగదీశ్ శెట్టర్, వక్కలిగ నేత సీటీ రవి పేర్లపై చర్చలు జరుగుతున్నాయి. ఏకాభిప్రాయం వస్తే కర్ణాటక బీజేపీ అధ్యక్షుడి ఎంపిక కూడా త్వరలో పూర్తవుతుందని, లేకపోతే పెండింగ్‌లో పెట్టే అవకాశాలున్నాయని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

**పరిశీలనలో కేంద్ర మంత్రుల పేర్లు!**

బీజేపీ జాతీయ అధ్యక్షుడుగా ధర్మేంద్ర ప్రధాన్ పేరు ప్రధానంగా పరిశీలనలో ఉందని, బిహార్ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల్లో పార్టీ గెలుపులో ఆయన కీలక పాత్ర పోషించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ధర్మేంద్ర ప్రధాన్‌తో పాటు కేంద్ర మంత్రులు భూపేంద్ర యాదవ్, శివరాజ్ సింగ్ చౌహాన్, మనోహర్‌లాల్ ఖట్టర్ పేర్లు కూడా చర్చలో ఉన్నప్పటికీ ప్రధాన్‌కే ఎక్కువ అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది.

## ప్రభుత్వ వాదనను విజయవంతంగా తిప్పికొట్టాం



న్యూఢిల్లీ

వందేమాతరం, ఎన్నికల సంస్కరణలపై ఉభయ సభల్లో ఇటీవల జరిగిన చర్చల సమయంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వ వాదనల్లో పస లేదని నిరూపించామని రాహుల్ గాంధీ తెలిపారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత కూడా అయిన రాహుల్ శుక్రవారం పార్టీ ఎంపీలతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రతిపక్షాల నుంచి ఎదురైన దాడితో ప్రభుత్వం ఒత్తిడికి గురైనట్లుగా కనిపించిందన్నారు. 'వందేమాతరం, ఎస్ఐఆర్ అంశాలపై ఉభయసభల్లో తీవ్ర వాదోపవాదాలు జరిగాయి. ఆ రెండు చర్చలలోనూ, మేము ప్రభుత్వ వాదనలను తిప్పికొట్టినందుకు సంతోషంగా ఉంది. ఎస్ఐఆర్ చర్చ సమయంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కలవర పడ్డారని, పార్లమెంటులో దుర్భాషను కూడా ఉపయోగించారు'అని ఎంపీలతో భేటీ అనంతరం రాహుల్ మీడియాతో అన్నారు. ఓటు చోరీ అంశంపై ప్రభుత్వానికి ప్రమేయం ఉందన్న విషయం యావత్ దేశానికే తెలుసన్నారు. ఇండిగో సంక్షోభం, వాయు కాలుష్యం, కార్మిక చట్టాలు వంటి ప్రజా సమస్యలను ప్రస్తావించడంలో కాంగ్రెస్ పార్టీ విజయవంతమైందన్నారు.

## చైనీయులకు సులువుగా బిజినెస్ వీసాలు

**నిబంధనలు సడలించిన భారత ప్రభుత్వం**

న్యూఢిల్లీ



భారత్‌ను సందర్శించే చైనా వృత్తి నిపుణులకు సులువుగా బిజినెస్ వీసాలు జారీ చేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నిబంధనలను సడలించింది. వీసా దరఖాస్తులను ఇకపై వేగంగా ఆమోదించబోతున్నారు. లద్దాఖ్ ఘర్షణ తర్వాత దెబ్బతిన్న భారత్%-%చైనా సంబంధాలు ఇటీవల మళ్లీ గాడిన పడుతున్న సంగతి తెలిసిందే. అమెరికా ఆంక్షలు, టారిఫ్‌ల నేపథ్యంలో చైనాతో వాణిజ్య సంబంధాలకు భారత్ అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగానే బిజినెస్ వీసా నిబంధనల్లో తాజాగా మార్పులు చేసింది. తక్కువ కాలంపాటు భారత్‌ను సందర్శించే చైనా వృత్తి నిపుణులకు సులువుగా వీసాలు ఇవ్వడం ద్వారా వారి సేవలు ఉపయోగించుకోవచ్చని, చైనాతో సంబంధాలు మరింత మెరుగుపడతాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే, వీసా దరఖాస్తుదారుల తనిఖీ ప్రక్రియలో ఎలాంటి మార్పు లేదని అధికార వర్గాలు వెల్లడించాయి. చైనా దరఖాస్తుదారుల నేపథ్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఆమోదంపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపాయి. చైనా వృత్తి నిపుణులకు గతంలో ఎంప్లాయ్‌మెంట్ వీసాలు(ఈ వీసాలు) జారీ చేస్తుండేవారు. వీటి కాలపరిమితి ఆరు నెలలు లేదా అంతకంటే ఎక్కువ. బిజినెస్ వీసాలకు సంబంధించి మార్పు చేసిన నిబంధనలు అన్ని దేశాల దరఖాస్తుదారులకు వర్తిస్తాయి. అయితే, ఈ నిర్ణయం వల్ల చైనీయులు ఎక్కువగా లబ్ధి పొందనున్నారు. ఈ వీసాల జారీ ప్రక్రియను నాలుగు వారాల్లోపే పూర్తి చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. చైనా పరికరాలు, యంత్రాలతో ఉత్పత్తి కార్యకలాపాలు సాగించే భారతీయ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో లాభం చేకూరనుంది. చైనా నిపుణులు బిజినెస్ వీసాలపై ఇండియాకు వచ్చి, సదరు కంపెనీలకు సహకరించే వీలుంది. చైనా పౌరులకు టూరిస్టు వీసాలను జారీ చేసే ప్రక్రియను ఈ ఏడాది జూన్‌లో ప్రభుత్వం పునఃప్రారంభించిన సంగతి తెలిసిందే.

**స్వాగతించిన చైనా విదేశాంగ శాఖ**

చైనా నిపుణులకు బిజినెస్ వీసాలను సులువుగా, వేగంగా జారీ చేస్తూ భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి గువో జియాకున్ శుక్రవారం స్వాగతించారు. ఇదొక సానుకూలమైన ముందడుగుగా అభివర్ణించారు. ప్రయాణాలను సులభతరం చేస్తే ఇరుదేశాల ఉమ్మడి ప్రయోజనాలు నెరవేరుతాయని అభిప్రాయపడ్డారు. భారత్, చైనా ప్రజల మధ్య అనుబంధం బలోపేతం కావాలన్నదే తమ ఆకాంక్ష అని ఉద్ఘాటించారు. ఇరుదేశాలు పరస్పరం సహకరించుకుంటూ ముందుకెళ్లాలని చెప్పారు.

## సంపాదకీయం

# ఇండిగో గుత్తాధిపత్యంపై మళ్లీ ప్రశ్నలు

ఇటీవల ఇండిగో విమానాల సంఘటన భారతదేశంలో ప్రపంచీకరణ, పెట్టుబడిదారీ వర్గం పాలక వ్యవస్థల పనితీరుపై అనేక ప్రశ్నలను మరోసారి లేవనెత్తింది. గత దశాబ్దాలలో ప్రయాణీకులు ఇలాంటి అస్తవ్యస్తమైన పరిస్థితిని ఎప్పుడూ ఎదుర్కోలేదు. లగేజీ కౌంటర్లలో లగేజీని అప్పగించిన తర్వాత కూడా ఫ్లైట్లు రద్దు కావడం, ఆపై ప్రయాణీకు లకు తమ లగేజీ దొరక్కపోవడం లాంటి సంఘటనలు ప్రజలకు నోట్ల రద్దు నాటి అస్తవ్యస్తతను మరోసారి గుర్తు చేశాయి. ఎక్కడి వారు అక్కడే గప్చుప్ అయ్యే పరిస్థితి దాపురించింది. ఇది కేవలం ఒక్క విమాన సంస్థ వైఫల్యం అని గానీ, ప్రస్తుత పాలకవర్గం గత విధానాలపై నింద వేసి తప్పించుకు నేంత తేలికైన సమస్య కాదు. ఒక్క నవంబర్లోనే దాదాపు 900 కంటే ఎక్కువ విమానాలను ఇండిగో రద్దు చేసింది. ఆ తర్వాత డిసెంబర్ 6న 1600 ఫ్లైట్లు, డిసెంబర్ 7న 850 ఫ్లైట్లను రద్దు చేయడం చూస్తే, ఇంతటి అధిక స్థాయిలో సర్వీస్ లోపాలు, నియంత్రణలో వైఫల్యాలు భారత ప్రజలు గతంలో ఎప్పుడూ విన్నది లేదు. సాధారణ ప్రజలు, మధ్యతరగతి ఇప్పటికే భారతీయ రైల్వేలపై ఆశలు వదులుకున్నారు. గత బాలసోర్ రైలు సంఘటన గాయం ఇంకా ప్రజల జ్ఞాపకాల నుండి చెరిగి పోలేదు. రైల్వే సేవలలో నాణ్యతా ప్రమాణాలు అత్యంత దిగువ స్థాయిలో ఉన్నాయనేది ప్రయాణీకులందరికీ అనుభ వమే. ఒక్కొక్క సేవను కార్పొరేట్ కాంట్రాక్టుల గుప్పెట్లో పెట్టిన తర్వాత రైల్వే సేవలు మరింత దారుణంగా మారి పోయాయి. రైలు బోగీల్లో కంపుకొట్టే దుర్గంధాన్ని భరించక తప్పని పరిస్థితి. దానికి తోడు గంటల కొద్దీ రైళ్ల ఆలస్యం వర్ణనాతీతం. తక్కువ జీతాలు తెచ్చుకునే కార్మికులకు రైల్వే తప్ప మరో మార్గం లేదు.. ఈ విపత్కర సంధి దశలో మధ్యతరగతి ప్రజలు, కాస్త ఎక్కువ డబ్బులు ఇచ్చి అయినా సరే, విమాన సేవల్ని కొనుగోలు చేయాలని ఆశించారు. ఒకప్పుడు ధనిక వర్గానికి మాత్రమే పరిమితమైన విమాన ప్రయాణాన్ని, ఇండిగో వంటి కంపెనీలు చవకగా అందించడంతో, రైల్వేలపై అసంతృప్తితో ఉన్న మధ్యతరగతి వర్గం విమానాలపై ఆధారపడటం మొదలుపెట్టింది. సరిగ్గా ఇదే సమయంలో, ఇలాంటి వర్గంతో భారతదేశంలో వ్యాపారం చేసి భారీ లాభాలను ఆర్జించవచ్చని భావించిన ఇండిగోకు మార్గం సుగమం అయింది. ఈ రెండు అంశాలు కలసి ఇండిగోకు గోల్డెన్ ఏజ్ను అందించాయి.. 1990లో ప్రారంభమైన ప్రపంచీకరణతో, పాలకవర్గాలు దేశ ఆర్థిక విధానాలను పెట్టుబడిదారీ వర్గానికి అనుకూలంగా మార్చడం మొదలుపెట్టాయి. ఇటీవల అది వేగం అందుకుంది. ఇటీవల ఎల్ఐసీ తన నిధుల్ని భారీగా ఒక ప్రత్యేక కంపెనీ బాండ్ల కొనుగోలులో వినియోగించిందనే చర్చ కొనసాగుతుంది. అయితే ఎల్ఐసీ ఆ విమర్శను తిప్పి కొట్టినప్పటికీ, ప్రజల మెదళ్లలో సందేహాలు లేకపోలేదు. జియో ఉచిత సేవలతో టెలిఫోన్ రంగం ఒకటి రెండు సంస్థల చేతుల్లోకి వెళ్లినట్టుగానే, 'పెద్ద చేప చిన్న చేపను తినేసే' గుత్తాధిపత్యం ప్రతి రంగంలోనూ మొదలైంది. చివరకు లేబర్ కోడ్లలో మార్పులతో మొత్తం పారిశ్రామిక వాతావరణం కూడా పెట్టుబడిదారీ వర్గానికి అనుకూలంగా మారబోతోంది. శ్రమ దోపిడీ ఏ స్థాయిలో కొనసాగించినా సరే, శ్రామికుడిని 12 గంటలు పని స్థలాల్లో పనిచేయించినా సరే సమ్మెలను అంగీకరించేది లేదనే పరిస్థితి మెల్లమెల్లగా శిలాశాసనం కాబోతుందా? అనే ప్రశ్న కార్మికుల్లో మెదులుతూనే ఉంది.. నేడు విమాన సేవల్లో దాదాపు 60 శాతం మార్కెట్ను ఒక్క ఇండిగో ఆక్రమించింది. విరామం లేకుండా రైళ్లను నడిపే పైలట్ల మాదిరిగానే, లాభాల వేటలో విమాన సర్వీస్ల లో కూడా పైలట్లకు సరైన విరామం కలిగించకుండా కార్పొరేట్లు సేవలందిస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే ప్రభుత్వ సంస్థలు పైలట్లకు సరైన విరామం కలిగించడానికీ, ఇతర సేవల్లో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మార్పులు చేయడానికీ ప్రయత్నించడం హర్షించదగ్గ విషయం. అయితే, ఈ మార్పులకై కంపెనీలకు సంవత్సరం కంటే ఎక్కువ సమయం ఇచ్చినప్పటికీ, వారు ఆ సర్వీసులను అందించలేకపోవడం, దాంతో పాటు బుకింగ్లను తీసుకుంటూ ప్రయాణికులను ఇబ్బంది పెట్టడం ఏ మాత్రం సమంజసం కాదు. సర్వీస్ అందించలేని పరిస్థితుల్లో బుకింగ్లను తీసుకోకూడదు. ఒకవేళ తీసుకున్నా, కనీసం రెండు రోజుల ముందు అయినా సరే రద్దు వార్తలను ప్రయాణికులకు అందించి ఉంటే, ఎయిర్పోర్ట్లో లగేజీలు జమ అయిన తర్వాత ఫ్లైట్లు అందకపోయే దారుణమైన పరిస్థితి తప్పేది. ధనవంతులు, మధ్యతరగతి వర్గం ప్రయాణం చేసే విమానాల పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నప్పుడు, రైల్వేల వంటి సాధారణ ప్రజలు ప్రయాణించే సంస్థలనైనా, పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు, లేదా పబ్లిక్ సెక్టార్ ఇన్సూరెన్స్ కంపెనీలనైనా ఇలాంటి ప్రైవేటు సంస్థలకు పూర్తిగా అప్పగిస్తే, పరిస్థితులు ఇంకా ఎంత దారుణంగా ఉంటాయో ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఏ సర్వీసైనా ప్రైవేటీకరణ అయిన వెంటనే అది ఉన్నతంగా మారిపోతుందని నాయకులు భారత ప్రజల చెవుల్లో పూలు పెడుతుంటారు. భజనలో కూరుకుపోయిన కొంత భాగం మధ్యతరగతి వర్గం కూడా ఇదే భావించడం చూస్తున్నాం. కానీ, అది అన్ని వేళలా నిజం కాదని ఈరోజు ఇండిగో సంఘటన బహిర్గతం చేసింది. ప్రభుత్వాలను సైతం శాసించగలిగే స్థాయికి ఇలాంటి గుత్తాధిపత్య సంస్థలు రాకముందే, ప్రభుత్వాలు ప్రజల కోణంలో ఆలోచించి, ప్రజలకు పనికొచ్చే ఆర్థిక విధానాలు అవలంబించగలిగితేనే, ఇలాంటి విపత్కర పరిణామాల నుండి ప్రజలకు విముక్తి లభిస్తుంది.

# గ్లోబల్ సమ్మిట్ దేశానికి మార్గదర్శకం!




తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 విజయవంతమైంది. ఫ్యూచర్ సిటీ వేదికగా జరిగిన ఈ సదస్సు రాష్ట్ర అభివృద్ధికి చిహ్నంగా నిలిచింది. ముఖ్యమంత్రి నేతృత్వంలో విడుదలైన 'తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ 2047' రాష్ట్రాభివృద్ధికి మాత్రమే కాకుండా దేశ ప్రగతికి కూడా తోడ్పడనుంది. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ ఎదగడమే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్ 2047' నినాదంతో దూసుకుపోతోంది.. విద్య, యువతకు ఉపాధి, మహిళా సాధికారత, రైతు సంక్షేమం, ఉద్యోగులకు భరోసా ఇలా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ రాష్ట్ర సుస్థిర సమగ్ర అభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్లో ప్రత్యేక లక్ష్యాలను నిర్దేశించుకుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047తో వందేళ్లు పూర్తవుతాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. 2047లో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలంటే పరిశ్రమలు, వ్యవసాయం, సేవా రంగం పట్ల సమగ్రమైన ప్రణాళికలు అవసరం. ప్రస్తుత జీఎస్డీపీ రూ.16.41 లక్షల కోట్ల నుండి ట్రిలియన్ దిశగా, అక్కడి నుండి 3 ట్రిలియన్ దిశగా చేరు కునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రంగాల వారీగా పెట్టుబడులను లక్ష్యంగా నిర్ధేశించుకుంది. విజన్ డాక్యుమెంట్లో ఈ రంగాలను ప్రభుత్వం సెక్టార్ల వారీగా విభజించింది. ఈ డాక్యుమెంట్ను 4 లక్షల మంది ప్రజల సూచనలు, ఐఎస్బీ నిపుణులు, నీతి అయోగ్ సహకారంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ప్రణాళిక రూపొందింది. పారి శ్రామికాభివృద్ధికి అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా మాన్యుఫ్యాక్చర్ హబ్లు, ఏరోస్పేస్, సెమికండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్ హబ్స్, లైఫ్ సైన్స్, రేడియల్ హైవేలు, విద్యుత్తు వాహనాల తయారీ అంటూ జిల్లాల వారీ సమతుల్య అభి వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు యువతకు ఉన్నతస్థాయి ఉద్యోగాల కోసం మానవ పెట్టుబడి, డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంగా ప్రభుత్వం ఈ డాక్యుమెంట్ రూపొందించింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ గ్లోబల్ సమ్మిట్లో రూ.5,75,000 కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదరడం తెలంగాణ అభివృద్ధి దిశగా గొప్ప అడుగు. పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతులను అందిస్తూ ప్రభుత్వం నిర్మిస్తున్న 'ఫ్యూచర్ సిటీ' ఈ పెట్టుబడుల ఆకర్షణ కేంద్రంగా మారింది. ఐటీ రంగంలో ప్రముఖ కంపెనీలతో పాటు విద్యుత్, రియల్ ఎస్టేట్, పర్యాటకం, ఫార్మా, ఆటోమొబైల్, డేటా సెంటర్లు పెట్టుబడి పెట్టేందుకు భారీగా ముందుకొచ్చాయి. ఈ ఫ్యూచర్ సిటీలో వేల కోట్ల పెట్టుబడులతో పాటు ఎన్నో వేల ఉద్యోగ అవకాశాలు ఉండనున్నాయి. అలాగే ప్రభుత్వం ఈ సిటీలో పారిశ్రామిక అభివృద్ధితో పాటు పర్యావరణానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లాలో 30,000 ఎకరాల భారత్ ఫ్యూచర్ సిటీ కార్బన్ రహిత ప్రాంతంగా రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఇక వ్యవసాయంలో అధికోత్పత్తి, ఆహార ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు రైతు సంఘాలు, గిడ్డంగులు, మార్కెట్లు ఏర్పాటు చేస్తున్నారు. దాంతో పాటు సంక్షేమం, సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇచ్చారు. వచ్చే ఐదేళ్లలో మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.1 లక్ష కోట్ల రుణాలు, 60 ఏళ్ల వారికి ఆరోగ్యం అందుతుంది. ఇక ప్రజారోగ్యానికి రూ.30,000 కోట్లు కేటాయించనున్నారు. మరోవైపు విద్యా వ్యవస్థలో అప్రెంటిషిప్ విధానం తీసుకొచ్చి తెలంగాణ స్కిల్ మిషన్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో యువతకు అవకాశాలు మెరుగుపర్చేందుకు విజన్ డాక్యుమెంట్లో ప్రాధాన్యతిచ్చారు. ఈ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ కేంద్రకంగా జరిగిన ప్పటికీ హైదరాబాద్ సాంకేతిక కేంద్రంగా మారుతూ పరిసర జిల్లాలకు కూడా విస్తరిస్తోంది. అభివృద్ధిని కేవలం గ్రేటర్కు మాత్రమే పరిమితం చేయకుండా జహీరాబాద్, నిజామాబాద్, కాకతీయ టెక్స్టైల్ పార్క్, కొడంగల్ క్లస్టర్లతో ప్రాంతీయ అభివృద్ధికి కూడా ప్రభుత్వం కృషి చేస్తోంది. ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు, అధికారుల కృషితో ఈ సమ్మిట్ విజయవంతంగా ముగిసి ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఈ ప్రాంగణాన్ని సందర్శించడానికి ప్రభుత్వం మూడు రోజుల పాటు అవకాశం కల్పించింది. గ్లోబల్ సమ్మిట్కు ఊహించిన దానికంటే భారీ స్పందన రావడంతో తెలంగాణ 'అన్స్టాపబుల్', 'అన్బీటబుల్'గా మారడం ఖాయం. తెలంగాణ ప్రభుత్వ సంకల్పం, ప్రజల సహకారంతో వికసిత్ భారత్కు తెలంగాణ మార్గదర్శకంగా నిలుస్తుంది.

# ఖాదీ పరిశ్రమను కాపాడరా?

"మేక్ ఇన్ ఇండియా-మేడ్ ఇన్ ఇండియా, విదేశీ వద్దు-స్వదేశీ ముద్దు" ఇదీ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ స్లోగన్. బహిరంగ సభలు, మన్‌కీ బాత్ లాంటి వేదికలపై ఉత్సాహంగా, ఆకట్టుకునేలా ప్రసంగిస్తారు. మన ప్రధాని మాటలకు అర్థలు వేరులే.అన్నట్లుగా ఆచరణలో కనబడుతుంటుంది. ఇందుకు తెలంగాణలోని ఖాదీ వస్త్ర పరిశ్రమనే ఉదాహరణ. స్వాతంత్రానికి ముందు, ఆ తరువాత 2014 వరకు ఆదరణ లభించిన ఖాదీ పరిశ్రమ..నేడు మూసివేత దిశలో కొట్టుమిట్టాడుతోంది. చాలాచోట్ల వస్త్ర పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం నుండి ఆదరణ, ప్రోత్సాహకాలు లేక ఉత్పత్తులు సాగించలేని దుస్థితికి నెట్టవేయబడ్డాయి. స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో 1919లో బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ఏర్పడ్డ ఖాదీ వస్త్ర పరిశ్రమకు 1948 వరకు మహాత్మా గాంధీ ప్రాతినిధ్యం వహించారు. ఆ తరువాత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు ఖాదీ పరిశ్రమకు అధ్యక్షులుగా ఉన్నారు. దేశ వ్యాప్తంగా ఖాదీ విలేజ్ ఇండిస్టీస్ కమీషన్ (కేవీఐసీ), ఖాదీ బోర్డులు ఏర్పాడ్డాయి. వస్త్ర ఉత్పత్తితో గ్రామాల్లో ప్రారంభమైన కుటీర పరిశ్రమ ఇతర రంగాలకు విస్తరించింది. ఖాదీ కమీషన్ కిందనే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాడ్డాయి. వాటికి నలభైశాతం రాయితీలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే.. బడా కార్పొరేట్, విదేశీ వస్త్ర పరిశ్రమలు ఏర్పాడ్డాక..చిన్న, మధ్య తరహా కుటీర వస్త్ర పరిశ్రమ కుదేలైంది. ఇందులో మొదటి వేటు ఖాదీ పరిశ్రమపైనే పడింది. నాణ్యమైన పత్తి నుండి దారంగా (చేతి ద్వారా స్పిన్నింగ్), ఆ తరువాత మగ్గం ద్వారా ఖద్దరు వస్త్రాన్ని ఉత్పత్తి చేసి ఆయా ప్రాంతాల్లో అమ్మకాలు సాగించే వావిలాల, మెట్‌పల్లి ఖాదీ సంస్థలు..కార్పొరేట్ పరిశ్రమలతో పోటీ పడలేక, కేంద్ర ప్రభుత్వం నుండి ప్రోత్సాహం లేక మూసివేత దశకు చేరుకున్నాయి. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలాలలోని ఖాదీ పరిశ్రమకు దేశ వ్యాప్త చరిత్ర ఉంది. ఈ ఖాదీ సంస్థకు మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు, మాజీ ఎంపీలు కెప్టెన్ లక్ష్మికాంతారావు, వొడితెల రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ రెడ్డి అధ్యక్షులుగా వ్యవహరిం చారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ, పీవీ కూతురు వాణీదేవి ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. గతంలో ఇక్కడ ఉత్పత్తి అయిన జాతీయ జెండా ఎర్రకోటపై రెపరెపలాడేది. ఇక్కడి ఖద్దరు వస్త్రాలు ఇరత రాష్ట్రాల్లో ప్రాచూర్యం పొందేవి. గతంలో వేల సంఖ్యలో ఉన్న కార్మికులు..ఇప్పుడు కనీసం యాభై మంది కూడా పని చేయని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రస్తుతం ఈ ఖాదీ పరిశ్రమ మూసివేత దశలో ఉంది. రెండేండ్లుగా కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన మార్కెటింగ్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్ (ఎండీఏ) ఇతర నిధులు రావడం లేదని ఇక్కడి కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మెట్‌పల్లి ఖాదీ పరిశ్రమ కూడా బారీష్టాలు ఎదుర్కొంటుంది. స్పిన్నర్, వీవింగ్ కార్మికులకు చేతినిండా పని కల్పించలేని పరిస్థితులు నెలకొన్నాయి. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి, పూడూరు..కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆస్తులున్నాయి. ఖాదీ పరిశ్రమ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడంతో పూడూరులోని కొంత స్థలం విక్రయానికి పెట్టగా..అది వివాదానికి దారితీసింది. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఖాదీ పరిశ్రమను పరిరక్షణకు, అభివృద్ధికి పట్టించుకునే దిక్కులేదు. ఆయా జిల్లా కేంద్రాల్లో పరిశ్రమల కేంద్రం ఉన్నప్పటికీ..ఇక్కడి అధికారులకు ఖాదీ పరిశ్రమపై కనీస అవగాహన లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం పథకాలు, ఇతర నిధులపై జిల్లా స్థాయి అధికారులతో పార్లమెంటు సభ్యులు దిశ సమావేశం నిర్వహిస్తారు. కరీంనగర్, నిజామాబాద్ పార్లమెంట్ల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బండి సంజరు, ధర్మపురి అరవింద్ వారి పరిధుల్లోని ఖాదీ పరిశ్రమల గురించి ఇప్పటి వరకు పట్టించుకున్న దాఖలాలు లేవు. వారి పరిధుల్లోని వావిలాల, మెట్‌పల్లి ఖాదీ పరిశ్రమలను సందర్శించి..కేంద్రం నుండి రావాల్సిన నిధులు, ప్రోత్సాహకాలను అందించేలా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తొలి అధ్యక్షులు మహాత్మా గాంధీ, వారి స్వదేశీ ఉద్యమస్ఫూర్తితో ఏర్పడ్డ వావిలాల, మెట్‌పల్లి ఖాదీ పరిశ్రమలను కాపాడుకోవాల్సిన అవసరం రాష్ట్ర కాంగ్రెస్ సర్కారుపై ఉంది.

# స్వాతంత్ర్య సమరయోధుడు కె.ఎస్. శాస్త్రి

కొల్లూరు సత్యనారాయణ శాస్త్రి (కె.ఎస్.శాస్త్రి) ప్రముఖ భారత స్వాతంత్ర్య సమరయోధుడు. గాంధీ సెంటర్ వ్యవస్థాపకుడు. గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లబాయ్ పటేల్ లాంటి నాటి స్వాతంత్ర్య పోరాట అగ్ర నేత లకు సన్నిహితులు. బులుసు, దువ్వూరి, దుర్గాబాయి వంటి వారితో కలిసి ఉద్యమాలలో పాల్గొన్నారు. ముఖ్యంగా ఆయన "విశాఖ గాంధీ"గా సుపరిచి తుడు. కొల్లూరు సత్యనారాయణశాస్త్రి తూర్పు గోదావరి జిల్లా లోని పెద్దాపురం లో నవంబరు 1922 లో జన్మించాడు. పాఠశాల విద్యను రాజమండ్రిలోనూ, కళాశాల విద్యను విజయనగరం లోనూ పూర్తిచేసాడు. ఆయన తండ్రి బ్రహ్మజీ రామశర్మ దేశభక్తుల కుటుంబానికి చెందినవాడు. బాల్యంలో శాస్త్రి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకుల ప్రభావానికి లోనయ్యాడు. బాల్యం నుండే స్వాతంత్ర్యోద్యమాలలో పాల్గొన్నాడు. బులుసు సాంబమూర్తి, దుర్గాబాయి దేశ్ముఖ్, దువ్వూరి సుబ్బమ్మ వంటి వారితో తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించిన ఉద్యమాలలో కలసి పనిచేసాడు. ఆయన క్విట్ ఇండియా ఉద్యమంలో చేసిన పోరాట క్రమంలో కరండ్లీపూర్ క్యాంపు వద్ద నాలుగు మాసాలు జైలు శిక్ష అనుభవించాడు. తరువాత జైలు నుండి విడుదలై జనవరి 1944లో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ను స్థాపించాడు. దాని ఫలితంగా అయన గృహంపై పోలీసు రైడింగ్ జరిగి ఆ యూనియన్ నిషేధించ బడింది. ఏప్రిల్ 1944 లో ఆయన స్టేట్ స్టూడెంట్స్ కాంగ్రెస్ ను స్థాపించారు. ఆయన మహాత్మా గాంధీ కంటే నేతాజీ సుభాష్ చంద్రబోస్ నే ఎక్కువగా ఇతర యువకుల వలెనే యిష్టపడే వాడు. కాలానుగుణంగా ఆయన మహాత్మాగాంధీ అహింసా పోరాటానికి దగ్గరయ్యాడు. పట్టుదల కలిగిన కాంగ్రెస్ సభ్యుల ప్రభావంతో ఆయన మార్క్సిజం పై దృష్టి సారించారు. కాంగ్రెస్ లో సోషలిస్టుగా మారారు. స్వాతంత్ర్యం తరువాత ఆయన జయప్రకాష్ నారాయణ యొక్క సోషలిస్టు ఉద్యమాలకు ప్రభావితుడైనారు. సామ్యవాదిగా ఆయన ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలలో పాల్గొనేవారు. ఆయన ఆల్ ఇండియా ఎన్.ఎం.డి.సి వర్కర్స్ ఫెడరేషన్ కు 14 సంవత్సరాల పాటు జనరల్ సెక్రటరీగా పనిచేసారు. బొబ్బిలి సీతానగరం చక్కెర ఫాక్టరీ ఉదంతం మూలంగా ఆయన గ్రామీణ ప్రజానీకానికి దగ్గరయ్యాడు. ఆ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ అధ్వర్యంలోని నిజాం షుగర్స్ చే నడపబడి, ప్రైవేట్ వ్యక్తుల పరం చేయడానికి వ్యతిరేకంగా 14 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్షను చేపట్టాడు. ఆయన 1985 లో గాంధీ సెంటర్ స్థాపించడంతో గుర్తింపు పొందాడు. ఈ సంస్థ పేదరిక నిర్మూలన, గ్రామ స్వరాజ్యం, మత సామరస్యం పై వర్క్ షాపులు, సెమినార్లు నిర్వహించారు. సదరు సంస్థ ద్వారకా నగర్ లోని బాపూ భవన్ లో గాంధీజీ జీవితం, తత్వం పై అనేక పుస్తకాలతో కూడిన గ్రంథాలయాన్ని కూడా నిర్వహించడం జరిగింది. గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లబాయ్ పటేల్ లాంటి గొప్ప స్వాతంత్ర్య సమరయోధులతో ఆయనకు సాన్నిహిత్యం ఉండేది. వారితో కలిసి పని చేశారు. ముఖ్యంగా శాస్త్రిపై గాంధీ ప్రభావం ఎక్కువగా ఉంది. ఏం సాధించాలన్నా గాంధేయ మార్గమే శరణ్యమని ఆయన గట్టిగా నమ్మేవారు. జీవితాంతం అదే మార్గాన్ని ఆయన అనుసరించారు. అదే మార్గంలో వెళ్లాలని అందరికీ చెప్పేవారు. ఆయన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మద్దూరి అన్నపూర్ణయ్యకు స్వయాన బావమరిది. విశాఖ నగరంలో గాంధీ సెంటర్ వ్యవస్థాపక కార్యదర్శిగా 40 ఏళ్లుగా ఉన్నారు. వివిధ ట్రేడ్ యూనియన్లకు నాయకుడిగా వ్యవహరించారు. ఆయన 2016 డిసెంబరు 13 న తన 95వ యేట మరణించారు.

రాజకీయాల్లో చెరగని ముద్ర తేళ్ల లక్ష్మీకాంతమ్మ

# సింగరేణి నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుంది





**రెడ్ హిల్స్ లోని సింగరేణి భవన్ వద్ద బిజెపి ధర్నా**

**బిజే ఎల్ పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో పాటు పలువురు బిజెపి శ్రేణులను అరెస్టు**

**హైదరాబాద్ :** సింగరేణి నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో రెడ్ హిల్స్ లోని సింగరేణి భవన్ వద్ద బిజెపి ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో పాటు పలువురు బిజెపి శ్రేణులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎవడబ్బ సొమ్మని సీఎం రేవంత్ రెడ్డి తన ఫుట్ బాల్ సరదా కోసం రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.ఇది ముమ్మాటికీ ఆర్థిక నేరమే నన్నారు. డబ్బులను సింగరేణిలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి లేదంటే కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయవచ్చు కదా ప్రజాధనంతో ఫుట్‌బాల్ ఆడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి ? ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు నిన్ను ఫుట్ బాల్ ఆడుకుంటారని హెచ్చరించారు. సీఎం ఫుట్ బాల్ సరదా కోసం రూ.100 కోట్లకుపైగా ఖర్చు పెట్టడం ప్రజాధనం దుర్వినియోగం కాదా ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మెస్సీతో ఫుట్ బాల్ మ్యాచ్ ఆడడానికి ప్రభుత్వం రూ.ఎన్ని కోట్లు ఖర్చు చేస్తోందో, ఏ యో శాఖల నుంచి ఖర్చు చేస్తోందో, ఎందుకు ఖర్చు చేస్తోందో సీఎం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేసారు. సీఎం రేవంత్ టీమ్ ను సింగరేణి స్పాన్సర్ చేస్తోందని మీడియాలో చూసాను. ఈ ఫుట్ బాల్ ఆట కోసం సింగరేణి డబ్బులను ఎంత ఖర్చు చేస్తున్నారు. ఎందుకు ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వ శాఖలేవైనా దుబారా ఖర్చులు చేస్తే ను కట్టడి చేయాల్సిన సీఎం, స్వయంగా తన సరదా కోసం దుబారా చేయడం ఆర్థిక నేరమే మెస్సీ టీమ్ తో రేవంత్ టీమ్ ఫుట్ బాల్ ఆడడం వల్ల రాష్రానికి వచ్చే ప్రయోజనమేంటో సీఎం చెప్పాలి. అంతర్జాతీయ ఫుట్ బాల్ దిగ్గజం లియోనిల్ మెస్సీ ఒక ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడితే, అప్పీయరెన్స్ ఫీజు కింద రూ.70 కోట్లు తీసుకుంటారని మీడియా చూసా మరి మెస్సీకి ఇచ్చే అప్పీయరెన్స్ ఫీజు ఏ ప్రభుత్వ శాఖ ఇస్తోంది. దాని వల్ల కలిగే ప్రయోజనమేంటని ప్రశ్నించారు. మెస్సీకి ఇచ్చే మొత్తంతోపాటు ఆయన వ్యక్తిగత భద్రత సిబ్బందికి వసతి, విమాన ఖర్చులను ప్రభుత్వమే భరిస్తున్నది. అంతా కలిపి రూ.వంద కోట్లకుపైగా ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. సింగరేణి, పర్యాటక, క్రీడల శాఖల నుంచి నిధులను మెస్సీ టూర్ కు మళ్లించినట్టు సమాచారం. ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ తో ఈ మూడు శాఖలకు కలిగే ప్రయోజనమేంటి దేశంలోనే అత్యుత్తమ పది క్రికెట్ గ్రౌండ్లలో ఒకటైన ఉప్పల్ స్టేడియానికి ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ తో తూట్లు పొడుస్తున్నారు. ఈ ఎగ్జిబిషన్ మ్యాచ్ కోసం ఉప్పల్ క్రికెట్ గ్రౌండును ఫుట్ బాల్ గ్రౌండుగా మార్చాలి. మ్యాచ్ ముగిసాక మళ్లీ దాన్ని క్రికెట్ గ్రౌండుగా మార్చాలి. దీని కోసం రూ.10 కోట్ల వరకు ఖర్చు కావచ్చుట. మరి ఇదంతా దుబారా కాదా, దీని వల్ల ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ నాణ్యత దెబ్బతినదా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన సింగరేణి శాఖను సీఎం రేవంత్ టీమ్ కు స్పాన్సరుగా ఉండడానికి ఎందుకు అంగీకరించారో చెప్పాలని డిమాండ్ చేసారు.. సీఎం రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పూర్తిగా సరెండర్ అయ్యారు. భట్టి ఆర్థిక శాఖ బిల్లుల క్లియరెన్సుకు 30 శాతం కమిషన్లు తీసుకుంటున్నా సీఎం పట్టించుకోవడం లేదు. అందుకే ఇపుడు సీఎం రేవంత్ ఫుట్ బాల్ సరదా కోసం డిప్యూటీ సీఎం తన సింగరేణి శాఖ ద్వారా పూర్తిగా సహకరిస్తున్నారు రేవంత్ రెడ్డి కాలేజీ రోజుల్లో ఫుట్ బాల్ ఆడేవారట. అప్పటి సరదా తీర్చుకోవడం కోసం ఇపుడు మెస్సీతో రాష్ట్ర ప్రభుత్వ సొమ్ముతో ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడుతున్నారు. ఒక గంటన్నర మ్యాచ్ కోసం సీఎం ముందుగా ప్రాక్టీస్ చేసుకోవడానికి మర్రిచెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో ఏకంగా ఫుట్ బాల్ గ్రౌండును ఏర్పాటు చేశారు. ఇందుకోసం రూ.ఐదు కోట్లు ఖర్చు చేశారు. ఎవడబ్బ సొమ్మని సీఎం రేవంత్ రెడ్డి తన సరదా కోసం రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. రూ.వంద కోట్ల ప్రజాధనంతో నీ ఫుట్ బాల్ సరదా తీర్చుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి ... ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు నిన్ను ఫుట్ బాల్ ఆడుకుంటారు. గుర్తుంచుకో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో భాగంగానే ఈ ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ అని సిగ్గులేకుండా చెప్తున్న మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, ఈ ఫుట్ బాల్ మ్యాచ్ తో తెలంగాణ ఎలా రైజింగ్ అవుతుందో చెప్పాలి. గ్లోబల్ సమ్మిట్ జరిగింది డిసెంబరు 8,9 తేదీల్లో. ఆ సమ్మిట్ ముగిసిన నాలుగు రోజులకు ఈ ఫుట్ బాల్ మ్యాచ్ నిర్వహిస్తూ, ఈ మ్యాచ్ సమ్మిట్ లో భాగమని చెప్పేందుకు మంత్రులకు సిగ్గుండాలన్నారు. అసలు గ్లోబల్ సమ్మిట్ ప్లానింగులో ఈ ఫుట్ బాల్ మ్యాచ్ లేనే లేదు. అసలు రేవంత్ సర్కార్ రెండేళ్లు పూర్తి చేసుకున్న విషయం ఈ ఫుట్ బాల్ ప్లేయర్ మెస్సీకి తెలుసా కేరళ ప్రభుత్వం ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ నిర్వహించడం తమ వల్ల కాదని నిరాకరిస్తే, మెస్సీ ఇండియా టూర్ ను ప్లాన్ చేసిన ఈవెంట్ ఆర్గనైజేషన్ సీఎం రేవంత్ రెడ్డిని ముంబైలో కలిసి తెలంగాణలో నిర్వహించాలని కోరారు. కేంద్ర మాజీ మంత్రి సుశీల్ కుమార్ షిండే మనవరాలి పెళ్లి కోసం సీఎం రేవంత్ రెడ్డి అక్టోబరు 31న ముంబై వెళ్లినపుడు అక్కడ ఫుట్ బాల్ మ్యాచ్ ఈవెంట్ ఆర్గనైజర్లు కలిశారు. అంటే హైదరాబాద్ లో ఫుట్ బాల్ మ్యాచ్ పెట్టాలనేది నెల రోజుల క్రితం డిసైడ్ అయింది. కానీ గ్లోబల్ సమ్మిట్ మూడు నెలల క్రితం డిసైండ్ అయింది. మరి వాస్తవాలు ఇలా ఉంటే సీఎం, మంతులు గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా ఫుట్ బాల్ మ్యాచ్ అనడం సిగ్గుచేటు. సీఎం రేవంత్ తన సరదా కోసం ఫుట్ బాల్ ఆడుకునేట్టయితే, అందుకు స్పాన్సర్లను చూసుకోవాలి. కానీ సర్కార్ సొమ్ముతో ఫుట్ బాల్ ఆడడం ప్రజాధనం దుర్వినియోగం చేయడమే. బీఆర్ఎస్ సర్కార్ ఈ కార్ రేసింగ్ ఈవెంట్ ద్వారా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందంటున్న రేవంత్ సర్కార్ ... మరి ఇపుడు ఫుట్ బాల్ మ్యాచ్ ఆడడం ప్రజాధనం దుర్వినియోగం కాదా. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి శిక్షార్హుడు కాదా ఫుట్ బాల్ మ్యాచ్ నిర్వహణ కోసం ప్రజాధనం ఖర్చు చేయడంపై క్యాబినెటు భేటీలో చర్చ జరిగిందా. మరి రూ.వంద కోట్లకు పైగా జనం సొమ్మును ఖర్చు చేస్తున్నపుడు క్యాబినెట్ అనుమతి అవసరం లేదా మేం లేవనెత్తిన ఈ ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పిన తర్వాతనే ఫుట్ బాల్ మ్యాచ్ ఆడాలి. లేదంటే ఈ ఫుట్ బాల్ మ్యాచ్ కు వ్యతిరేకంగా బిజెపి మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు.

### పంచాయతీ ఎన్నికల్లో భీమదేవరపల్లి,ఎలకతుర్తి మండలాల

# సర్పంచ్‌లకు అభినందించిన మంత్రి పొన్నం



**హుస్నాబాద్ :** సర్పంచ్ లుగా గెలిపించిన గ్రామాల అభివృద్ధికి ఐక్యంగా పని చేయాలని సూచించిన మంత్రి పొన్నం ప్రభాకర్.గ్రామాల అభివృద్ధికి అండగా ఉంటాం. గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చేస్తామన్న మంత్రి.అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.తెలంగాణ గ్రామ పంచాయతీ మొదటి దశ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గం లో ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలంలో పోలింగ్ జరిగింది.గెలిచిన సర్పంచ్ లకు ఉప సర్పంచ్ లకు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు.గాంధీజీ కలలు కన్న విధంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలిప్రజల సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి ప్రజా ప్రతినిధుల దృష్టికీ తీసుకొచ్చి పరిష్కారం చేసుకోవాలి.ప్రజా పాలన ప్రభుత్వం లో గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్లు మొదటి దశలో మంజూరు చేసింది.రెండవ దశ త్వరలోనే ప్రారంభం అవుతాయి200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఇంకా ఎవరికైనా రాకపోతే అర్హులకు ఉచిత విద్యుత్ ఇచ్చేలా చేయాలి.అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు ఇస్తున్నాం కొత్తగా పేర్లు కూడా చేర్చాం ఇది నిరంతర ప్రక్రియనూతన ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలి.సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాంమన నియోజకవర్గం రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శంగా స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశాం.భీమదేవరపల్లి లో 15 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.ఎలకతుర్తి లో 11 గ్రామ పంచాయతీ లకు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది.సర్పంచ్ లు పార్టీలకు అతీతంగా గెలిచినప్పటికీ ఆయా పార్టీలనా నియోజకవర్గం లో 173 గ్రామ పంచాయతీ లకు 16 ఏకగ్రీవంగా గెలిచాడు.14 తారీకు చిగురు మామిడి ఎన్నికలు ఉన్నాయి17 హుస్నాబాద్, కోహెడ అక్కన్న పేట,సైదాపూర్ మండల ఎన్నికలు జరుగుతాయి.మీ అందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుంది.మిగిలిన మండలాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండిముఖ్యమంత్రి కేబినెట్ మంత్రులు అహర్నిశలు కష్టపడుతున్నాం.నా తరుపున మీకు లేఖలు పంపించడం జరిగింది అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది అన్ని రంగాల్లో నెంబర్ ఉండేలా కృషి చేస్తున్నాం. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసుకొని ఈ ప్రాంతానికి నీళ్ళు అందిస్తాం.వారి ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తాంనూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు మేము కలిసి గ్రామాల అభివృద్ధికి పని చేస్తాం.నా నియోజకవర్గంలో ఉన్న 173 మంది సర్పంచ్ లకు పంచాయితీ రాజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి ప్లాన్ ఆఫ్ యాక్షన్ పై శిక్షణ ఉంటుంది.శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి 100 కోట్లు కేటాయించండిదానికి సంబంధించిన నివేదిక తయారు చేయాలని వైస్ చాన్సలర్ ను కోరుతున్నజిల్లా మంత్రులం కలిసి ముఖ్యమంత్రి కోరుతాం.

# రెండవ గ్రామ పంచాయతీ ఎన్నికలు

## అధికారుల ర్యాండమైజేషన్ ప్రక్రియ




**సిద్దిపేట :** రెండవ గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రక్రియలో భాగంగా అధికారుల ర్యాండమైజేషన్ ప్రక్రియ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి ఆధ్వర్యంలో నిర్వహించారు జిల్లాలోని అక్బర్పేట్ భూంపల్లి, బెజ్జంకి, చిన్నకోడూరు దుబ్బాక, మిర్దొడ్డి, నంగునూరు, నారాయణరావుపేట్, సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్ మరియు తొగుట 10 మండలాలలో 182 గ్రామాల్లో 1644 వార్డులకు సంబంధించి ప్రిసెండింగ్ అధికారులు 1973 మరియు అదనపు ప్రిసెండింగ్ అధికారులు 2436 మొత్తం 4409 అధికారులకు 1644 పోలింగ్ స్టేషన్ గాను ర్యాండమైజేషన్ ప్రక్రియ స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో రెండవ విడతలో నిర్వహించనున్న గ్రామపంచాయితీ ఎన్నికలను పూర్తిస్థాయిలో శాంతియుతంగా, నిబంధనలకు లోబడి, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి శాఖ కూడా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ర్యాండమైజేషన్ అనంతరం పిఓ, ఓపిఓలకు కేటాయింపులు తుది జాబితాల రూపంలో సంబంధిత శాఖలకు పంపిణీ చేయబడినట్లు అధికారులు పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ గూర్చి శిక్షణను కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా పంచాయితీ అధికారి రవీందర్, విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఈ డి ఎం ఆనంద్ వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల ఫేజ్ 1 ఫలితాల్లో బిజెపికి గ్రామీణ ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదానికి ధన్యవాదాలు

**బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు**

**హైదరాబాద్ :** పంచాయతీ ఎన్నికల ఫేజ్1 ఫలితాల్లో భారతీయ జనతా పార్టీకి గ్రామీణ ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదానికి హృదయపూర్వక ధన్యవాదాలు. బిజెపి మంచి విజయం సాధించడం? గ్రామాల్లో పార్టీ క్రమేణా బలోపేతం అవుతోందని, ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని స్పష్టంగా తెలుస్తోంది. నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్రామపంచాయతీల అభివృద్ధికి కట్టుబడి ఉంది.గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులు– కొత్త రోడ్లు, వీధి దీపాలు, స్మశానవాటికలు, రైతు వేదికలు, పేదల కోసం ఉచిత బియ్యం, పక్కా ఇండ్లు, మరుగుదొడ్లు, ఉజ్వలా గ్యాస్ కనెక్షన్లు, మహిళ సంఘాలకు రుణాలు, యువతకు స్వయం ఉపాధి పథకాలు, ఉపాధి హామీ నిధులు, తాగునీరు, ఆరోగ్య భద్రత, పిఎం కిసాన్ వంటి పథకాలు – గ్రామీణ జీవనాన్ని గణనీయంగా మార్చుతున్నాయి. ఈ అభివృద్ధి పట్ల ఉన్న ప్రజల నమ్మకమే బిజెపికి వచ్చిన ఈ విజయానికి కారణం.ఇంకా మిగిలిన స్థానిక సంస్థల ఫేజ్?2, ఫేజ్?3 ఎన్నికల్లో బిజెపి మరింత బలంగా పోటీ చేస్తుంది. బిజెపి కార్యకర్తలందరికీ విజ్ఞప్తి– ప్రజల్లోకి వెళ్లండి, గ్రామాల్లో కేంద్రం చేస్తున్న అభివృద్ధిని వివరించండి, బిజెపిని మరింత బలపరచండి. గ్రామాల అభివృద్ధి కోసం? గ్రామ భవిష్యత్తు కోసం? మిగిలిన రెండు దశల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపిని అత్యధిక స్థానాల్లో గెలిపించాలని ప్రజలకు హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేసారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు 5 గురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడటంపై నిషేధం



**కరీంనగర్ :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 14, 2025న జరగనున్న రెండవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతిభద్రతల పరిరక్షణ మరియు ఎన్నికల ప్రశాంత నిర్వహణ కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత బిఎన్ ఎస్ ఎస్, లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చిగురుమామిడి, గన్నేరువరం, తిమ్మాపూర్, మానకొండూరు మరియు శంకరపట్నం మండలాల పరిధిలో ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి. ఈ మండలాల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం లేదా సమావేశం కావడం పూర్తిగా నిషేధించబడింది.ఈ ఉత్తర్వులు శుక్రవారం 14-12-2025 ఆదివారం వరకు అమలులో ఉంటాయి.ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## వనపర్తి జిల్లా నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలకు పోలీసు కట్టుదిట్టమైన బందోబస్తు



**వనపర్తి :** వనపర్తి -4 ఆత్మకూరు-1 మొత్తం 5 కేంద్రాల్లో 1340 మంది అభ్యర్థులకు ప్రవేశ పరీక్ష పరీక్షా కేంద్రాల వద్ద 163 ఃఔెూ సెక్షన్ అమలు వనపర్తి జిల్లాలో డిసెంబర్ 13, 2025 (శనివారం) రోజున జరగనున్న జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ?2026 కోసం వనపర్తి జిల్లాలో 5 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1340 మంది విద్యార్థులు హాజరుకానున్నారని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, అన్నారు.ఈ పరీక్షలు ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని ప్రశాంతంగా జరిగేలా సంబంధిత పోలీసుఅధికారులకు భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ...జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలు అత్యంత ప్రతిష్టాత్మకమైనవి. జిల్లాలో పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసుశాఖ సమగ్ర భద్రత ఏర్పాట్లు చేసింది. ప్రతి పరీక్షా కేంద్రంలో పోలీసు బందోబస్తు సిబ్బంది విధుల్లో ఉంటారు. సర్కిల్ ఇన్స్పెక్టర్లు స్వయంగా పర్యవేక్షిస్తారు. ప్రజలు పోలీసులకు సహకరించాలి, విద్యార్థులు భయపడకుండా ధైర్యంగా పరీక్ష రాయాలని ఎస్పీ అన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద 13-12-2025 ఉదయం 08:00 నుండి సాయంత్రం 04:00 వరకు 163 ఃఔెూ.( సెక్షన్ 144) సెక్షన్ అమల్లో ఉంటుంది పరీక్ష కేంద్రాలకు 500 మీటర్లు పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రజలు గుమిగూడ వద్దని ఆమె సూచించారు.

## రామన్నగట్టు రిజర్వాయర్ నిర్మాణం కోసం సెక్రటేరియట్ ముట్టడిస్తా..

**రేవంత్ పాలనలో రైతాంగం రోడ్డు ఎక్కింది.గ్రామ గ్రామాన మన అభివృద్ధి మాత్రమే ఉంది.**

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి :** రెండవ విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా వనపర్తి మండలం కాసింనగర్, నాగమ్మ తండా,కేంద్రీయ తండా గ్రామాల బి.ఆర్.ఎస్ అభ్యర్థులు రెవెల్లి.రాములు, గోవిందు నాయక్ శక్రునాయక్ తరపున విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈప్రాంత సాగు నీటి కోసం 50కోట్లు మంజూరి చేయించి "రామన్న గట్టు రిజర్వాయర్"నిర్మాణం కోసం పూనుకున్నాం అని దురదృష్టం ప్రభుత్వం అధికారం కోల్పోవడం వల్ల ముందుకు సాగలేదని ఈ ప్రభుత్వం రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణం నిర్లక్ష్యం చేస్తుందని అనేక సార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణ పనులు వెంటనే చేపట్టకపోతే ప్రజలతో కలసి సెక్రటేరియట్ ముట్టడిస్తా అని హెచ్చరించారు. ఏనాడైనా కె.సి.ఆర్ హయాములో యూరియా కోసం రైతులు రోడ్డు ఎక్కినారా కానీ నేటి ప్రభుత్వంలో యూరియా కోసం రైతులు రోడ్డు పాలైనారని,కరెంట్ కోతలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారని,మద్దతు ధర,బోనస్ లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని ఇన్ని కష్టాలు అనుభవించి కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రేవంత్ రెడ్డి మేము ఎన్ని తప్పులు చేసిన ప్రజలు మాకు మద్దతు ఇచ్చారని సంక్షేమ పథకాలు రద్దు చేస్తారని అప్రమత్తంగా ఉండి కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపు ఇచ్చారు. గ్రామ పంచాయతీలను రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేశారని ఆరోపించారు. గట్టు యాదవ్,రమేష్ గౌడ్,విజయ్ కుమార్,వేణు గోపాల్, గంధం. పరంజ్యోతి, దేవర్ల. నరసింహ,చిట్యాల. రాము,ఏర్వ. సాయిప్రసాద్, బండారు.కృష్ణనాగన్న యాదవ్,గులాం ఖాదర్ ఖాన్,ప్రేమ్ నాథ్ రెడ్డి, ఇమ్రాన్, జోహెబ్ హుస్సేన్ ,మంద.రాము, మునికుమార్, అలీమ్, నవాజ్ శిరువాటి. శంకర్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.



## అఖండ-2పై నెగెటివిటీ నిజమే: రామ్ ఆచంట

వాయిదాలను దాటుకోని అఖండ2: తాండవం థియేటర్స్‌లోకి వచ్చేసింది. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కిన ఈ చిత్రంలో సంయుక్త, ఆది పినిశెట్టి, హర్షాలీ మల్హోత్ర, కబీర్ దుహాన్ సింగ్, శ్వాస్థ ఛటర్జీ, రాన్సన్ విన్సెంట్, అచ్యుత్‌కుమార్ తదితరులు నటించారు. ఎం తేజస్విని సమర్పణలో రామ్ ఆచంట, గోపి ఆచంట భారీ బడ్జెట్‌తో నిర్మించారు. అయితే, తాజాగా ఈ మూవీ రివ్యూలు, ఫలితంపై వారు రియాక్ట్ అయ్యారు. అఖండ సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తుందని నిర్మాతలు రామ్ ఆచంట, గోపీ ఆచంట పేర్కొన్నారు. బుక్‌మైషోలో కూడా గంటకు 25వేలకు పైగా టికెట్లు అమ్ముడుపోతున్నాయన్నారు. హిందీ బెల్ట్‌లో సుమారు 800 థియేటర్స్‌లలో విడుదల చేశామన్నారు. అక్కడ కూడా మంచి టాక్ వచ్చిందన్నారు. అయితే, టాలీవుడ్‌లో వచ్చే రివ్యూలను తాము తప్పు పట్టడం లేదన్నారు. ఒక సినిమా రివ్యూ విషయంలో ఎవరి ఒపీనియన్ వారికి ఉండటంలో తప్పులేదన్నారు. కానీ, గ్రౌండ్ రియాలిటీ వేరుగా ఉందన్నారు. రివ్యూలతో సంబంధం లేకుండా సినిమాకు మంచి టాక్ వచ్చిందన్నారు. ఒక సినిమాకు వర్డ్ ఆఫ్ మౌత్ కీలకం అంటూ ప్రేక్షకుల ద్వారా మంచి టాక్ దక్కిందని తెలిపారు. 'అఖండ 2' మూవీకి ప్రేక్షకాదరణ దక్కినప్పటికీ.. ఇండస్ట్రీలో కాస్త నెగెటివిటీతో పాటు మిక్స్‌డ్ రిపోర్ట్ ఉందని రామ్ ఆచంట తెలిపారు.



## పెళ్లి తర్వాత ఇలాంటి రోజు వస్తుందని అనుకోలేదు

యంగ్ బ్యూటీ శోభిత ధూళిపాళ, అక్కినేని నాగచైతన్య ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. కొద్ది కాలంపాటు డేటింగ్‌లో ఉన్న వీరిద్దరు ఎన్ని వార్తలు వచ్చినప్పటికీ రెస్పాండ్ కాకుండా.. ఎంగేజ్‌మెంట్ చేసుకుని అందరికీ షాకిచ్చారు. సింపుల్‌గా అన్నపూర్ణ స్టూడియోస్‌లో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. పెళ్లి తర్వాత చైతు వరుస చిత్రాల్లో నటిస్తూ హిట్స్ సాధిస్తున్నాడు. కానీ శోభిత మాత్రం కొద్ది రోజులు పూర్తిగా ఇండస్ట్రీకి దూరం అయింది. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శోభిత ఆసక్తికర కామెంట్స్ చేసింది. వివాహం జరిగి ఏడాది పూర్తి కావడంతో తొలి వివాహ వార్షికోత్సవం సందర్భంగా పలు విషయాలు వెల్లడించింది. "ఇలాంటి రోజు వస్తుందని అనుకోలేదు. చైతుని పెళ్లి చేసుకున్నాక ఎన్నో చేయాలనుకున్నాను. హైదరాబాద్ మొత్తం చుట్టేయాలనుకున్నాను. కానీ కుదరలేదు. 2 సినిమాలతో బిజీ కావడం వల్ల నా కల నెరవేరలేదు. పెళ్లి తర్వాత దాదాపు 160 రోజులపాటు ఆ చిత్రాల షూటింగ్స్‌లో పాల్గొన్నాను. దాని కోసం ఎక్కువగా తమిళనాడులోనే ఉండాల్సి వచ్చింది. వివాహం తర్వాత నా భర్తను విడిచి ఉండాల్సిన రోజులు పెళ్లి తర్వాత వస్తాయని అస్సలు అనుకోలేదు" అని చెప్పింది. ఆ తర్వాత యాంకర్ తన వైవాహిక జీవితం గురించి ప్రశ్నించగా.."మనకు ఏదైనా ఒక విషయం నచ్చింది అంటే దానిని ఎలాగైనా సరే సాధిస్తాము. ఇక నచ్చకపోతే ఎంత సులభమైన పనైనా సరే కష్టంగా అనిపిస్తుంది" అని అన్నారు. శోభిత చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో మారడంతో నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. కాగా.. నాగచైతన్య సినిమాల విషయానికొస్తే.. కార్తీక్ దండు దర్శకత్వంలో 'వృష కర్మ' మూవీ చేస్తున్నాడు. ఇందులో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే షూటింగ్ ప్రారంభించగా.. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.



## 16 ఏళ్లకే హీరోయిన్‌గా ఇండస్ట్రీ హిట్.. ఆ ఒక్క కారణంతో సినిమాలకు దూరమైన బ్యూటీ!

16 ఏళ్ల వయసులో బాలివుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ.. తొలి సినిమాతోనే తిరుగులేని స్టార్ డమ్ తెచ్చుకుంది. 90వ దశకంలో ఇండస్ట్రీని ఒక ఊపు ఊపేసిన హీరోయిన్‌లలో రాగేశ్వరి లూంబా ఒకరు. ఉత్తరాధిన ఈ బ్యూటీకి ఒకప్పుడు ఓ రేంజ్‌లో ఫాలోయింగ్ ఉండేది. తొలి సినిమాతోనే తిరుగులేని స్టార్ డమ్ తెచ్చుకుంది. అన్యపాండే తండ్రి చంకీపాండే హీరోగా నటించిన అంఖేన్ సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన రాగేశ్వరి ఓ ఊపు ఊపింది. ఈ సినిమా అప్పట్లో క్రియేట్ చేసిన రికార్డులు అన్నీ ఇన్నీ కావు. ఆ ఏడాది రిలీజైన సినిమాల్లో అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాగా రికార్డు సృష్టించింది. ఆ తర్వాత 'మై ఖిలాడి తు అనారీ'లో నటించింది. ఈ సినిమా కూడా అప్పట్లో వండర్స్ క్రియేట్ చేసింది. ఈ సినిమాలో సైఫ్ ప్రేయసిగా నటించిన ఈ బ్యూటీ అక్షయ్ కుమార్‌కు చెల్లెలిగా నటించింది. అంతేకాకుండా ఈ సినిమా తర్వాత.. ఈ బ్యూటీని చాలా మంది అక్షయ్ కుమార్ చెల్లెలిగానే గుర్తుపెట్టుకున్నారు. వీళ్లిద్దరి అన్న, చెల్లెలి కాంబినేషన్ కలిసింది అంత హిట్టయింది. హీరోయిన్‌గా మాత్రమే కాదు సింగర్‌గా కూడా ఒక ఊపు ఊపింది రాగేశ్వరి. 90లలో ఈ బ్యూటీ పాటలకు శ్రోతలు పిచ్చెక్కిపోయేవాళ్లు. తన గాత్రంతో తిరుగులేని పాపులారిటీ తెచ్చుకున్నారు. అలాంటి స్టార్ డమ్ తెచ్చుకున్న ఈ బ్యూటీ సడెన్‌గా సినిమాలకు దూరమైపోయింది. 2000 సంవత్సరంలో, ఈ బ్యూటీకి పక్షవాతం వచ్చింది. ఎడమ భాగం పూర్తిగా కదలకుండా అయింది. కొంత కాలం చికిత్స తీసుకుని మళ్లీ మాములు స్థితికి వచ్చింది.

## 'చికిరి చికిరి' ఇండస్ట్రీ రికార్డ్




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నెక్స్ట్ ప్రాజెక్ట్ 'పెద్ది'. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన పోస్టర్స్, గ్లింప్స్ అదిరిపోగా.. ఈ మధ్య రిలీజ్ అయిన ఫస్ట్ సింగిల్ 'చికిరి చికిరి' ఇండస్ట్రీ రికార్డు క్రియేట్ చేసింది. ఈ క్రమంలో ఆడియన్స్‌కు థాంక్స్ చెప్తూ నోట్ షేర్ చేసింది మూవీ యూనిట్. 'మీకు థాంక్స్ చెప్పేందుకు మాటలు సరిపోవడం లేదు. చికిరి చికిరిపై మీరు కురిపించిన ప్రేమతో సెన్సేషన్ క్రియేట్ అయింది. 24 గంటల్లో హైయ్యెస్ట్ వ్యూడ్ ఇండియన్ సాంగ్‌గా రికార్డ్ క్రియేట్ చేసింది. 150 మిలియన్ ప్లస్ వ్యూస్, 1.8 మిలియన్ లైక్స్‌తో దూసుకుపోతుంది. యాపిల్ మ్యూజిక్, స్పాటిఫై, గ్లోబల్ యూట్యూబ్ చార్ట్స్‌లో టాప్‌గా నిలిచింది. మిలియన్‌కుపైగా రీల్స్, షాట్స్ 'చికిరి చికిరి' వైబ్‌ను సెలబ్రేట్ చేసుకున్నామని చెప్పేందుకు ఉదాహరణగా నిలిచాయి. ఈ రికార్డ్‌కు కారణమైన హీరోహీరోయిన్లు, నటీనటులు, టెక్నీషియన్లకు థాంక్స్' అంటూ చెప్పుకొచ్చారు నిర్మాత.

## ఇంటిమేట్ సీన్స్ ఒకే.. కానీ లిప్ లాక్ మాత్రం ఆ ఒక్కడికే ఇస్తా

టాలీవుడ్ ఇండస్ట్రీలో ఇప్పుడిప్పుడే పాపులారిటీ పెంచుకునే వారిలో కుషిత కల్లపు కూడా ఒకరు. 2023లో 'నీతోనే నేను' అనే సినిమాతో సినిరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తెలుగులో చంగురే బంగారు రాజా, మనోహరం వంటి సినిమాల్లో నటించింది. 2024లో బాబు అనే మూవీలో కనిపించింది. ఇక ఇటీవల 'చిరంజీవ'లో నటించిన ప్రేక్షకులను మెప్పించింది. త్వరలో '3 రోజేస్' అనే వెబ్‌సిరీస్‌తో రాబోతుంది. ఈ సిరీస్ ను డైరెక్టర్ మారుతి క్రియేటర్ గా వ్యహరించగా నిర్మించారు. మాగీ దర్శకత్వం వహించారు. మరికొన్ని గంటల్లో స్ట్రీమింగ్ కాబోతుంది. ఈ నేపథ్యంలో.. తాజాగా, కుషిత కల్లాపు ప్రమోషన్స్‌లో భాగంగా షాకింగ్ కామెంట్స్ చేసింది. బోల్డ్ సీన్స్ చేయడానికి రెడీగా అని యాంకర్ ప్రశ్నించగా.. "ఇంటిమేట్ సీన్స్ అయితే ఒకే కానీ లిప్ టూ లిప్ కిస్ సీన్స్ మాత్రం చేయను. లిక్ లాక్ సీన్స్ చేయడానికి ఇంట్లో వాళ్లు ఒప్పుకోరు. అలా అని కాదు కానీ నాకూడా అలా చేయడం ఇష్టం లేదు. యానిమల్ లో తృప్తి దిమ్రి చేసిన పాత్రకు ఎంత పేరొచ్చినా..నేను మాత్రం అటువంటి క్యారెక్టర్స్ చేయను. పెళ్లి చేసుకోవాలనుకుంటున్నా. నా మొదటి ముద్దు అయినా హగ్ అయినా నా భర్తకు మాత్రమే ఇస్తాను. ఈ విషయంలో రాజీ పడేది లేదు. సినిమా అవకాశాల కోసం ఎలా పడితే అలా నటించాలనే ఆలోచన నాకు లేదు" అని చెప్పింది. మరి కుషిత తన మాటకే కట్టుబడి ఉందా? '3 రోజెస్' కోసం రూల్స్ బ్రేక్ చేసిందా? అనేది మరికొన్ని గంటల్లో తేలిపోతుంది. ఇక కుషిత కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. ఇలా అన్న వారిని ఎంతోమందిని చూశామని.. ఇలాంటివి చెప్పిన వారే బోల్డ్ సీన్స్‌లో రెచ్చిపోతారని ట్రోల్ చేస్తున్నారు.



## బాలయ్యపై అభిమానంతో వాయిదా

హెచ్‌ఎన్‌జి సినిమాస్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై ఉదయ్ శర్మ రచన,దర్శకత్వంలో మహదేవ్ గౌడ్, నాగరత్న నిర్మాతలుగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సఃకుటుంబానాం. రామ్ కిరణ్, మేఘ ఆకాష్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో నటకిరీటి రాజేంద్రప్రసాద్, హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, శుభలేఖ సుధాకర్, సత్య, రాజశ్రీ నాయర్ కీలకపాత్రలో పోషిస్తున్నారు. మణిశర్మ ఈ సినిమాకు సంగీతాన్ని అందించగా మధు దాసరి డిఓపిగా పనిచేశారు. ఎడిటర్ గా శశాంక్ మలి చేశారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర ట్రైలర్ కు సోషల్ మీడియా ద్వారా మంచి ప్రశంసలు వచ్చాయి. అయితే డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు మేకర్స్. బాలకృష్ణ – బోయపాటి శ్రీను దర్శకత్వంలో వస్తున్న 'అఖండ 2' ఇదే రోజున విడుదల కానుండటంతో.. మా సినిమా వల్ల ఎటువంటి చిన్నపాటి అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో మా సఃకుటుంబానాం చిత్రాన్ని డిసెంబర్ 19వ తేదీన విడుదల చేయడం జరుగుతుందని ప్రకటించారు. అఖండ తాండవం చిత్రం గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కొన్ని నిర్ణయాలు వ్యాపారం కోసం కాదు, ఎమోషన్స్ కోసం. అదేవిధంగా ఈ నిర్ణయం కూడా "జై బాలయ్య" అనే తెలుగువారి నినాదం కోసం అని చెప్పారు మేకర్స్.



Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com